నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శుక్రవారం | ఫిబ్రవరి 21, 2025 | www.navatelangana.com

అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

● సీపీఐ(ఎం), కేవీపీఎస్ నాయకులు



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ సయ్యద్ యాకుబ్ షావాలీ బాబా దర్గాలో తలనీలాలలు మాయం చేశారనే చర్చపై గురువారం సీపీఐ(ఎం) పార్టీ మండల నాయకులు మాదాసి యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్నారం షరీఫ్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. అన్నారం షరీఫ్ దర్గాలో వక్ఫ్ బోర్డ్ నియమనిబంధనలను ఉల్లంఘించి ఎవరికీ తెలియకుండా రూ.లక్షల్లో కుంభకోణం చేశారని, దర్గాలో విధులు నిర్వహిస్తూ కొంతమందితో చేతులు కలిపి లక్షల రూపాయలు దండుకున్నారని వక్ఫ్ బోర్డు అధికారులు అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దయాకర్ మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించి వారిని విధుల నుంచి తొలగించి చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని దర్గా దగ్గర పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అక్రమార్కులు దోచుకున్న డబ్బును త్వరగా రికవరీ చేసి భక్తుల సదుపాయాల కోసం మరుగుదొడ్లను, దర్గా అభివృద్ధి కోసం వినియోగించాలని డిమాండ్ చేశారు.

డీసీసీబీ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావుకు ఘన సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి

డీసీసీబీ, పీఏసీఎస్ చైర్మెన్‌ల పదవీ కాలం ఆరునెలలు పొడిగించిన సందర్భంగా టెస్కాబ్ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావును గురువారం పర్వతగిరి సొసైటీ చైర్మెన్ ఎం.మనోజ్ కుమార్, వర్ధన్నపేట చైర్మెన్ రాజేష్ కన్నా, వరంగల్ చైర్మెన్ హరిక్రిష్ణ, కాజీపేట్ చైర్మెన్ వనంరెడ్డి, వంగపాడు చైర్మెన్ రాజేష్, ఇతర చైర్మెన్‌లు మల్లారెడ్డి, రమేష్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల సన్మానం

డీసీసీబీ, టేస్కాబ్ చైర్మెన్ రవీందర్‌రావును గురువారం కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ తదితరులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. వారి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీవంజీ దీప్తికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి





పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామానికి చెందిన జీవంజి దీప్తి చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో జరిగిన ఈవెంట్‌లో 400 మీటర్ల పరుగును 57.82 సెకండ్లలో పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించిన శుభ సందర్భంగా దీప్తిని గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఫోన్ లైన్ ద్వారా దీప్తి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. గత పారా ఒలంపిక్స్‌లో రజక పతకం విజేత, అర్జున అవార్డు జీవంజి దీప్తి సాధించిన విషయం అందరికీ తెలిసిందే.

బాలల హక్కులు, చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలోని (కేజీబీవీ) కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో గురువారం షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో బాలల హక్కులు వివాహ చట్టాలపై అవగాహన కార్యక్రమం పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో షేర్ ఎన్జీవో కో-ఆర్డినేటర్ తోట శిరీష మాట్లాడుతూ బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు బాల్యవివాహాలు, బాల కార్మికులు, బడి మానేసిన పిల్లలు, బాలలపై లైంగిక వేధింపులు, అక్రమ రవాణా ఇతర సమస్యలపై వాటి పరిణామాలు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై వి.గోవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడానికి చదువే ముఖ్యమని, విద్యార్థుల హక్కులకు భంగం కలిగినప్పుడు బాలలకు ఉన్న చట్టాల ద్వారా రక్షణ పొందాలన్నారు. బాలల సమస్యలు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 108కు లేదా 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీపీ ఎస్.సుమన్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అరుణ, ఎన్జీవో ప్రతినిధులు ప్రశాంతి, గాయత్రి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడికి నల్ల బ్యాడ్జీలతో నిరసన..

నవతెలంగాణ-నల్లబెల్లి



పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ అధికార పార్టీ నాయకులు జర్నలిస్టులపై దాడిని నిరసిస్తూ వారిపై తగు చర్యలు తీసుకోవాలని గురువారం తహసీల్దార్ ముప్పు కృష్ణకు వినతిపత్రం అందించారు. నర్సంపేట మండల కేంద్రంలోని సూర్య తెలుగు దినపత్రిక రిపోర్టర్ దొడ్డే వికాస్‌పై అధికార పార్టీ నాయకుడు టీపీసీసీ సభ్యులు దాడి చేసి తను నిర్వహించుకుంటున్న మెడికల్ ఏజెన్సీని ధ్వంసం చేసి, భౌతికంగా దెబ్బలు కొట్టించిన వ్యక్తులను ఉన్నత అధికారుల తెలియజేస్తూ చర్యలు తీసుకోవాలని నల్లబెల్లి మండల విలేకరుల సంఘం కోరుకుంటుందని అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులు నల్ల బ్యాడ్జిలను ధరించి నినాదాలు చేస్తూ తహసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. ప్రెస్ క్లబ్ బాధ్యులు పాషా, సాంబయ్యలు మాట్లాడుతూ ఈనెల 19న స్టేషన్‌ను శాసిస్తున్న రామలక్ష్మణులు అనే వార్త శీర్షిక ప్రచురించడంతో అదే రోజు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెండెం రామానంద్ తన అనుచరులతో పత్రిక రిపోర్టర్ ఇంటిపై దాడి చేయడం పట్ల పత్రికా స్వేచ్ఛకు భంగం వాటిల్లే విధంగా వ్యవహరిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో నల్లబెల్లి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు రాజు, రాజేందర్, రమేష్, వీరన్న, భాస్కర్, శ్రీను, నాగరాజు, రాజు కుమార్, సురేష్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు..

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని పలు గ్రామాలలో, మండల కేంద్రంలోని పీఏసీఎస్, ఇతర షాపులను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.అనురాధ ఆకస్మికంగా ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ రిజిష్టర్, స్టాక్ బోర్డును పరిశీలించి కృత్రిమ యూరియా కొరత రాకుండా చూడాలని, రైతులకు తప్పనిసరి బిల్లు అందించాలన్నారు. ఈతనిఖీలలో మండల వ్యవసాయశాఖ అధికారి రజిత, ఏఈఓ లు శివకుమార్, శ్రీకాంత్, ఎరువుల షాపుల యజమానులు, రైతులు, పాల్గొన్నారు.

ఎండలోనే ప్రయాణికుల ఎదురుచూపులు..



● షెల్టర్ ఎదుట నిలిచిన వాహనాలు
● అపరిశుభ్రంగా బస్ షెల్టర్ పరిసర ప్రాంతాలు
● మరోవైపు దుర్వాసన వెదజల్లుతున్న దుస్థితి

నవతెలంగాణ-వరంగల్

ప్రజల అవసరాల నిమిత్తం బయటికి వెళ్లాలంటే ఒకవైపు మండుతున్న ఎండలు మరోవైపు సరైన సమయానికి ఆర్టీసీ బస్సులు రాకపోయేసరికి ప్రయాణికులు బస్ షెల్టర్ లలో గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో బస్టాప్‌లలో కనీసం తాగునీటి సదుపాయం లేకపోవడంతో దాహంతో ప్రయాణికులు అలమటిస్తున్నారు. అదేవిధంగా కొన్ని బస్టాప్‌లలో మరుగుదొడ్లు లేకపోవడం మరి కొన్ని బస్ స్టాప్‌లలో మరుగుదొడ్లు ఉన్నప్పటికీ నీటి సౌకర్యం లేక నిరుపయోగానికి నిదర్శనంగా నిలిచాయి. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఇంటికే పరిమితమైన మహిళలు సైతం కంప్యూటర్ శిక్షణ వంటి చేతి వృత్తులు, కుటీర పరిశ్రమలలో మెళకువలు నేర్చుకునేందుకు, అదేవిధంగా దైవ దర్శనాలకు, ఏదైనా అవసరాల నిమిత్తం ఎక్కువ మంది మహిళలు బస్‌లలో ప్రయాణిస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్ర ప్రభుత్వం కల్పించారు కాని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రయాణికులకు సరిపడా బస్సుల సంఖ్యను మాత్రం పెంచ లేదు. బస్ స్టాప్‌లలో మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం కల్పించకపోయేసరికి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● **దుర్వాసన వెదజల్లుతున్న షెల్టర్ పరిసర ప్రాంతాలు**

గ్రేటర్ వరంగల్ పరిధిలో మోడరన్ బస్‌స్టాప్‌లు ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు మోడరన్ బస్ స్టేషన్‌ల నిర్మాణాలు ఇప్పటివరకు ఎక్కడ కూడా అమలుకు నోచుకోలేదు. ఇటీవల ఓ ప్రైవేట్ అడ్స్ సుమారుగా 60 నుంచి 80 బస్‌షెల్టర్ లను తమ అడ్వర్‌టైజ్‌మెంట్ నిమిత్తం ఏర్పాటు చేస్తామని ఒప్పందాలు చేసుకున్నారని సమాచారం. అందులో సుమారు పదుల సంఖ్యలో బస్ షెల్టర్‌లను వాళ్ళ అడ్వర్‌టైజ్‌మెంట్‌కు అనుకూలంగా ఏర్పాటు చేశారే తప్ప ప్రయాణికులకు అనుకూలంగా ఎక్కడ కూడా ఏర్పాటుచేసిన దాఖలాలు కనబడలేదని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కాశిబుగ్గ సర్కిల్ ఎదుట బస్‌స్టాప్‌ను ఏర్పాటు చేసినప్పటికీ ఆబస్‌స్టాప్ ముందు మున్సిపల్ సర్కిల్‌కు పనుల నిమిత్తం వచ్చిన వారు ఇష్టాను రీతిగా వాహనాలు బస్‌స్టాప్ ఎదుటనే పెట్టడంతో అక్కడ ప్రయాణికులు కూర్చోవాలన్నా, బస్సులు ఆగాలన్న ఇబ్బందికరంగానే మారింది. అదేవిధంగా బస్సులు కూడా ఆ బస్టాప్ దగ్గర ఆపకపోయేసరికి ప్రయాణికులు గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. ఇంతకుముందు ఒకటి నెంబర్, రెండవ నంబర్ బస్సులు కాశిబుగ్గ సర్కిల్ నుండి వెళ్ళేది. ప్రస్తుతం కాశిబుగ్గ సర్కిల్ నుండి లోకల్ బస్సులు రావడం లేదు. అదే విధంగా డిస్టిక్ బస్సులు కాశిబుగ్గ సర్కిల్ నుండి వివిధ ప్రాంతాలకు వెళు న్నప్పటికి బస్సులను కాశిబుగ్గ సర్కిల్ బస్ స్టాప్ దగ్గర ఆపడం లేదు. అందువల్ల ప్రయాణికులు కాశి బుగ్గ నుండి హనుమకొండ వంటి వివిధ ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

బస్ షెల్టర్ ప్రాంతాలలో దుర్వాసన వస్తుంది



వరంగల్ మహాత్మా గాంధీ మెమోరియల్ ఆసుపత్రి ప్రక్కన ఉన్న బస్ షెల్టర్ పరిసర ప్రాంతాల్లోకి ఎంజీఎం నుండి వచ్చే మురుగునీరు బస్‌షెల్టర్ లోకి రావడంతో దుర్వాసన వెదజల్లుతుంది. బస్సులు రాకపోయేసరికి గంటల తరబడి ఎదురుచడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల దుర్వాసనను పీల్చలేక ముక్కు మూసుకొని ఉండడంతో ప్రాణం పోయేంత పరిస్థితి ఉంటుంది.

-నాగుల హేమలత, వరంగల్

బస్సుల సంఖ్యను పెంచాలి



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమని రాష్ట్ర ప్రభుత్వం పథకాన్ని అమలు చేసింది కాని బస్సుల సంఖ్య పెంచకపోవడంతో మహిళలు తమ అవసరాల నిమిత్తం బస్సులలో ప్రయాణం చేయాలంటే గంటల తరబడి బస్సు షెల్టర్‌లలో ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉంది. అదేవిధంగా గ్రేటర్ పరిధిలో బస్సు షెల్టర్లను ఏర్పాటు చేయాలి. ప్రయాణికులకు తాగునీటి వసతి మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి.

-నలిగంటి రత్నమాల, ఐద్వా నాయకురాలు

బస్సులు ఎక్కువ ట్రిప్పులు వచ్చేటట్లు చూడాలి



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల చాలామంది మహిళలు వృత్తుల రీత్యా అవసరాల రీత్యా ఎక్కువ మంది బస్సు ప్రయాణం చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. కాని బస్సులో సకాలంలో రాకపోయేసరికి గంటల తరబడి ఎదురుచూస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రయాణికులకు సరిపడా బస్సులు వచ్చేటట్లు ఏర్పాటు చేయాలి.

-వలుస సరిత, కాశిబుగ్గ

మత్తు పదార్థాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

● కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, దీనిపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గురువారం అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్‌లతో కలిసి మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలోని 16 పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు రచించాలని, అవగాహన, చైతన్యం కల్పించడం వల్ల సమాజంలో మార్పును తీసుకు రావచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు గురించి, ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదయ్యాయనే వివరాలను పోలీసు, ఎక్సైజ్, టీఎస్ న్యాబ్, అటవీ, జీఆర్పీ పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ రవీందర్ మాట్లాడుతూ ప్రతి నెల నార్కోటిక్ కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100, సమీప పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలన్నారు. ఈసమావేశంలో డీఆర్‌వో విజయలక్ష్మి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చందర్, ఎఫ్ఆర్ఓ సందీప్, నార్కోటిక్స్ డీఎస్పీ సైదులు, డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ అరవింద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాంచందర్‌రావుకు కాంగ్రెస్ నాయకుల సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండకు చెందిన మాజీ ఎంపీటీసీ, ఇటీవల వెలమ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పల్లెపాటి రాంచందర్ రావును గురువారం వెలమ సంక్షేమ సంఘం నూతన భవనంలో కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, చింతనెక్కొండ గ్రామపార్టీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్‌లు అతనిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు సీనియర్ నాయకులు గురువారావు, చలపతి రావు, గాడుదుల రవి, నాయకులు గుగులోతు కిషన్‌నాయక్, చల్లా వెంకటేశ్వర్లు, మాసాని యాకూబ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలి

● రాష్ట్ర కో-పరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

నవతెలంగాణ-వర్ధన్నపేట



రుణమాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర కో-పరేటివ్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని డీసీసీ బ్యాంకులో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ లోని డీసీసీబీ బ్యాంక్ లో గురువారం రాయపర్తి, నందనం, వర్ధన్నపేట, ఐనవోలు, డీసీసీబీ బ్యాంకుల మేనేజర్‌లకు, నోడల్ అధికారులు, సొసైటీ సిబ్బందితో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని, సాంకేతిక కారణాలతో పంట రుణమాఫీ కాని రైతుల ఖాతాలు మెరుగు పరిచి వారికి మాఫీ లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న రుణాలను లీగల్‌గా కవర్ చేసి రికవరీ చేయాలని, బ్యాంకు లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, డిపాజిట్లు బంగారు రుణాలపై దృషిసారిస్తూ బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈసమీక్ష సమావేశంలో నోడల్ అధికారిని ఎజీఎం గొట్టం స్రవంతి, బ్రాంచి మేనేజర్‌లు సమత, శ్రావణ్, బద్రునాయక్, పాక్స్ చైర్మన్ కౌడగని రాజేష్ ఖన్నా, రామచంద్రారెడ్డి, సొసైటీ సీఈఓలు యాదగిరి, సంపత్, సోమయ్య, సిబ్బంది సురేష్, సమ్మయ్య, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీజీడీపీఎస్ సలహా కమిటీ సభ్యులుగా ప్రొఫెసర్ కంచె ఐలయ్య

నియమాకంపై పలువురు హర్షం..

నవతెలంగాణ-చెన్నారావుపేట



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటీ సలహా సభ్యుడిగా ప్రొఫెసర్ కంచె ఐలయ్య నియమాకం పట్ల పలువురు హర్షం వెలుబుచ్చారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చైర్మన్‌గా మరో 8 మంది సలహాదారులుగా నియమాకం చేసింది. ఇందులో ప్రముఖ రచయిత, ప్రొఫెసర్ కంచె ఐలయ్యను ప్రభుత్వం నియమాకం చేయడాన్ని స్వాగతిస్తున్నారు. ఐలయ్య సొంత మండలమైన చెన్నారావుపేట మండలం ప్రజలు సంతోషాన్ని పంచుకున్నారు. కంచె ఐలయ్య కొన్నేండ్లుగా సామాజిక అంశాల పట్ల అధ్యయనం చేసి అనేక పుస్తకాలను రచించి సమాజాన్ని చైతన్య పర్చడంలో కీలపాత్ర పోషిస్తూ వస్తున్నాడు. అనేక సెమినార్‌లలో తన ఉపన్యాసాలు, రచనలతో అట్టడుగు కులాలు సామాజిక న్యాయం అవశ్యకతను చాటిచెప్పారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి ప్రణాళిక సొసైటీ సభ్యుడిగా కంచె ఐలయ్యను నియమాకం చేయడాన్ని మేధావులు, ప్రజా సంఘాలు హర్షం వెలుబుచ్చాయి. కంచె ఐలయ్య ఆలోచనలు, సలహాలు ప్రభుత్వం స్వీరించడానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాజలింగంను హత్య చేసినవారిని కఠినంగా శిక్షించాలి

● పీసీసీ కార్యదర్శి అయూబ్

నవతెలంగాణ-కాశిబుగ్గ



సామాజిక కార్యకర్త రాజలింగంను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని టీపీసీసీ కార్యదర్శి మహమ్మద్ అయుబ్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై పోరాటం చేస్తున్న రాజలింగం హత్య చేయడాన్ని మానవతావాదులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై సామాజిక కార్యకర్తగా తన వంతు బాధ్యతగా భావించి హైకోర్టులో కేసు వేయగా, ఈ కేసును వాధిస్తున్న లాయర్ సహితం ఆరు నెలల క్రితం అనుమానస్పదంగా మరణించడం, రేపు కోర్టులో వాదనలు ఉండగా రాజలింగం హత్యకు గురి కావడం అనుమానాలకు తావిస్తుందన్నారు. రాజలింగం హత్య వెనుక ఉన్న మాజీ ఎమ్మెల్యేలను, హత్యను ప్రేరేపించిన కేటీఆర్, హరీష్‌రావు లను వెంటనే అరెస్టు చేయాలని, లేనిఎడల వారు సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. రాజలింగం హత్యపై ప్రభుత్వం వెంటనే జ్యూడిషియల్ ఎంక్వయిరీ చేసి రాజలింగం తో పాటు న్యాయవాది కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అవినీతికి పాల్పడితే ప్రశ్నించే వారిని ఇలా హత్యలకు గురైతే రేపు ప్రభుత్వం చేసే అవినీతిని ప్రశ్నించడానికి ప్రజలు ముందుకు రారని కాబట్టి రాజలింగం హత్యను మేధావులు, రాజకీయ పార్టీల నాయకులు ముక్తకంఠంతో ఖండిస్తూ బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాడాలని అయూబ్ పిలుపునిచ్చారు.

పైథాన్ ప్రొగ్రామింగ్‌పై శిక్షణ



నవతెలంగాణ-నర్సంపేట

బిట్స్ కళాశాలలో పైథాన్ ప్రొగ్రామింగ్‌పై మూడురోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. గురువారం కళాశాలలో ఈ శిక్షణను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలు నేర్చుకోవడానికి ఈ వర్కషాప్‌లు ఎంతోగానో ఉపయోగపడుతాయన్నారు. ప్రిన్సిపాల్ వీఎస్.హరిహరన్ మట్లాడుతూ విద్యార్థులు విషయ పరిజ్ఞానాన్ని తార్కింగా నేర్చుకోవాలని సూచించారు. రిసోర్స్ పర్సన్ జాఫర్ టాస్క్ మాట్లాడుతూ తమ ఆర్గనైజేషన్ ఇండస్ట్రీ అకాడెమియా అంతరాన్ని తగ్గించడానికి చేస్తున్న కృషిని వివరించారు.పైథాన్ బేసిక్స్, మెషిన్ లెర్నింగ్ అప్లికేషన్‌లో పైథాన్ లైబ్రరీలు వివరించారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లకు ఈప్రొగ్రాం ఉపయోగపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో డీన్ వి.నారాయణ, ఎస్ఈ విభాగాధిపతి వి.శ్రవణ్ కుమార్, ఏవో ఎస్.సురేష్, డీన్ సూపరింటెండెంట్ అఫైర్ ఫణీంద్ర, కో-ఆర్డినేటర్ రాజు, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీఉదయ్ హాస్పటల్‌పై ఐఎంఏకు ఫిర్యాదు

నవతెలంగాణ-వరంగల్



హనుమకొండ శ్రీఉదయ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో తనకు జరిగిన అన్యాయంపై గురువారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరం గల్ జిల్లా జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజిత్‌కి బాధితుడు సదానందం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వినతి పత్రంతో జత చేసిన రిపోర్ట్స్ చూసి సానుకూలంగా స్పందించిన ఐఎంఏ వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజిత్ బాధితుడు ఇచ్చిన శ్రీఉదయ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఫిర్యాదుపై ఐఎంఏ ఈసీలో చర్చించి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చినట్లు బాధితుడు సదానందం తెలిపారు.

పోచమ్మ మైదాన్‌లో దారుణం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పోచమ్మ మైదాన్‌లో ఒక వ్యక్తి భార్య, అత్త, మామలపై దాడి చేశారని స్థానికులు చెప్తున్నారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రత్న హోటల్ ఎదురుగా, భారతి డిగ్రీ కళాశాల లైన్ లో నివాసం ఉంటున్న జన్ను బాబు కుమార్తె పల్లవి, ఉర్సు ప్రాంతానికి చెందిన కోట చంద్రశేఖర్‌తో ప్రేమ వివాహం చేసుకున్నట్లు సమాచారం. కొన్ని రోజుల పాటు బాగానే కలిసి ఉన్నారని, గత ఏడాది కాలంగా గొడవలు జరుగుతున్నాయని, ఏడాది నుండి దూరంగా ఉంటున్న కోట చంద్రశేఖర్ గురువారం సాయంత్రం ఇంటికి వచ్చి అతని భార్య అత్త మామ లపై కత్తితో దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ముందుగా భార్యపై కత్తితో దాడి చేసి, అడ్డువచ్చిన అత్త మామలను సైతం కత్తితో దాడి చేశారని తెలిపారు. క్షతగాత్రులను స్థానికులు ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. భార్య పల్లవి (22), మామ బాబు (55) విషమ పరిస్థితిలో ఉన్నట్లు డాక్టర్లు చెప్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు..

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని గోపనపల్లి లో గల శ్రీదూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృధి పునర్నిర్మాణంలో భాగంగా శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కి గ్రామానికి చెందిన కీ.శే. నాంపల్లి దువ్వయ్య జ్ఞాపకార్థం వారి భార్య బుచ్చమ్మ, కొడుకులు కోడళ్ళు కుమారస్వామి-రేణుక, రవీందర్-రాధిక, సురేందర్-రాధిక దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి రూ.30,116 విరాళంగా అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన సాద రేణుక-పరశు రాములు రూ5,116 విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.



ఈ నెల 28 నుంచి మార్చి 2వరకు..

స్ప్రింగ్‌స్ప్రీ-2025 గ్రాండ్ కల్చరల్ ఉత్సవం

ముస్తాబవుతోన్న వరంగల్ ఎన్ఐటీ

ముఖ్యఅతిథిగా హాజరుకానున్న పద్మశ్రీ డాక్టర్ బ్రహ్మానందం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఎన్ఐటి వరంగల్ ప్రతిష్టాత్మక వార్షిక సాంస్కృతిక మహోత్సవం స్ప్రింగ్‌స్ప్రీ 2025-కు ముస్తాబవుతోంది. సంగీతం, నత్యం, కళలు, వినోదం వంటి రంగాల్లో ప్రతిభను వెలికి తీయడానికి వేదికగా స్ప్రింగ్ స్ప్రీ దక్షిణ భారతదేశంలోని ప్రముఖ కళాశాలల వార్షికోత్సవాల్లో ఒకటిగా పేరుగాంచింది. దేశవ్యాప్తంగా విద్యార్థులు, కళాకారులు, ప్రదర్శకులు ఈ మహో త్సవానికి హాజర వుతారు. పోటీలు, వర్క్ షాపులు, ప్రో-షోలు లాంటి విభిన్న కార్యాక్రమాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేయనున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనలు, సాహిత్య కార్యక్రమాలు, సాహస క్రీడలు, సంగీత విభావరి వంటి అనేక కార్యక్రమాలతో స్ప్రింగ్‌స్ప్రీ-2025 యువతలోని ప్రతిభను, సృజనాత్మకతను ప్రోత్స హించనుంది. ఈ వేడుకల్లో మరింత ఉత్సాహాన్ని నింపేందుకు పద్మశ్రీ డాక్టర్ బ్రహ్మానందం ముఖ్య అతిథిగా హాజరై స్ప్రింగ్‌స్ప్రీ 2025 వేదికపై సందడి చేయనున్నట్టు నిట్ స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ డి శ్రీనివాసాచార్య తెలిపారు.




చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితుల అరెస్టు

వారి నుంచి రూ.17లక్షల విలువ గల

240గ్రాములు బంగారం, నగదు స్వాధీనం

నవతెలంగాణ ఎన్జీవోస్ కాలనీ

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అయోధ్య పురం రైల్వే గేట్ వద్ద మడికొండ పోలీస్‌లు గురువారం వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు యువకులు అనుమాన స్పదంగా సంచరించడం గమనించి వారిని పట్టుకుని విచారించారు. దీంతో వారు పొంతనలేని సమాధానం చెప్పడం గమనించి వారిని సెర్చ్ చేయగా ఇద్దరి వద్ద నుంచి బంగారం, నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులు బానోతు ఉదయ్, బిర్రు ప్రణీత్‌లు గుర్తించినట్టు తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఖాజీపేట ఏసిపి తిరుమల్, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, ఖాజీపేట ఇన్స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి, ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, వంగర సబ్ -ఇన్స్పెక్టర్ దివ్య, మడికొండ సబ్-ఇన్స్పెక్టర్ రాజ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ రామ్‌చందర్, హెడ్ కానిస్టేబుల్ రామనాథం, కానిస్టేబుల్ రాకేష్ , నాగరాజు , ఇతర సిబ్బంది అందరిని సెంట్రల్ జోన్ డిసిపి షైక్ సలీమా, సీపీ అంబర్‌కిషోర్‌ఝా అభినందించారు.



శుసంవర్ధక శాఖ అధికారిగా విజయభాస్కర్

నవతెలంగాణ-సుబేదారి

పరకాల పశువైద్య కేంద్రంలో పని చేస్తున్న డాక్టర్ విజయభాస్కర్ హనుమకొండ జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ కే.వీ. నారాయణ జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది హనుమకొండ జిల్లా నుండి ఖమ్మం జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను డాక్టర్ విజయభాస్కర్ మర్యాద పూర్వకంగా కలిసారు.



మామిడి లింగయ్యకు ఘన సత్కారం

నవతెలంగాణ-సుబేదారి

సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని తెలుగు విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ మామిడి లింగయ్య కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగము అధ్యక్షునిగా నియ మితులైన సంద ర్భంగా కళాశాల విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మామిడి లింగయ్యను కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్ ,అధ్యాపకులు కర్ణాకర్. ఫిరోజ్, సదాశివ్, శ్రీధర్, సుచరిత, వరహా ఫాతిమా, రమాదేవి, జ్యోత్స్న, చందూలాల్, సంజీవ్, అంజన్‌రావు, ప్రవీణ్, లక్ష్మీనారాయణ తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ తెలుగు విభాగం అధ్యక్షునిగా నియమించడానికి విశ్వవిద్యాలయం అధికారులు చూపెట్టిన విధానం ప్రశంసనీయమైందని, తన ఎదుగుదలను చాలామంది అడ్డుకున్నప్పటికీ, చివరికి న్యాయం గెలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకెళ్లాలి

గౌతమ్ జూనియర్ కాలేజీ వీడ్కోలు వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు తమ లక్ష్యం వైపు దూసుకెళ్లి ఉజ్వల భవిష్యత్తును ఏర్పరచుకొని తల్లి దండ్రుల ఆశయాలను కొనసా గించాలి తెలి పారు. హన్మకొండ 55 డివిజన్ భీమారంలో ని ఎంటీఆర్ గార్డెన్స్‌లో గౌతమ్ జూని యర్ కాలేజీ వీడ్కోలు వేడు కలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి గౌతమ్ జూనియర్ కాలేజీ డైరెక్టర్స్ మంతెన భిక్షపతి, గొట్టె లక్ష్మణ్, బండి పరుశరామ్, మల్ల ధనుంజయ్, అంభీర శ్రీకాంత్ హాజ రయ్యారు. అనంతరం కాలేజీ డైరెక్టర్ అంభీర శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పే సమయం ఇంటర్మీడియట్ నుంచే మొదలవుతుందన్నారు. తల్లిదం డ్రుల కలలు సాకారం చేయాలంటే ప్రతి విద్యార్థి ఇప్పటినుంచే క్రమశిక్షణ, సమయపాలనతో ప్రణాళిక బద్ధంగా చదువాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఇసుక అక్రమ రవాణాదారుల అరెస్టు

లారీ, కారు స్వాధీనం : సీఐ ఆర్ సంతోష్

నవతెలంగాణ-ఆత్మకూరు

అనుమతులు లేకుండా ఇసుకను అక్ర మంగా రవాణా కఠినంగా శిక్షిస్తామని సీఐ ఆర్ సంతోష్‌కు మార్ హెచ్చ రించారు. మండల కేంద్రంలోని బీర్‌బాబా దర్గా వద్ద నేషనల్ హైవే-163పై స్థానిక ఎస్సై తిరుపతి, సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆత్మకూరు నుండి ములుగు రోడ్డు వైపుకు ఇసుక లోడ్‌తో వెళ్తున్న ఆపి తనిఖీ చేసి డ్రైవర్‌ను విచారించగా అనుమతులు లేకుండా పరకాల నుండి ఇసుకను అక్రమంగా గీసుగొండకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇసుక 28టన్నులు ఉంటుందని విలువ రూ.33,600 రూపాయాలు ఉంటుందని నిర్ధారించారు. ఈ ఇసుకను పరకాల వాగు నుంచి దొంగలించి గుట్టుచప్పుడు కాకుండా ఆత్మకూరు నుండి వయ దుగ్గొండి మీదుగా గీసుగొండకు తరలిస్తున్నట్లు నిందితుడు తెలిపాడు. ఇసుక లారీ యజమాని నడిపెల్లి శ్రీనివాస్‌రావు, నీట వారి లింగారావు, డ్రైవర్ పోలవేణి రమేష్‌లతో పాటు ఇసుక లారీని కాపలగా వెంబడిస్తూ కారులో వస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకొని లారీ, కారును స్వాధీన పరచుకొని నలుగురిపై ఇసుక దొంగలించిన నేరంపై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్టు సీఐ తెలిపారు.



క్రేన్ కూలి బావిలో పడడంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

వ్యవసాయ బావి పూడిక తీస్తుండగా క్రేను కూలి బావిలో పడడంతో అందులో పని చేస్తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ముస్తఫాపూర్ గ్రామ శివారులో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా తమ్మడపల్లి గ్రామానికి చెందిన గండికోట ఎల్లయ్య (70) మండలంలోని ముస్తఫాపూర్ రైతు ఏడు మేకల సంపత్ వ్యవసాయ బావిని పూటిక తీయడానికి కొద్దిరోజుల కిందట గుత్తకు తీసుకున్నాడు. రోజువారి కార్యక్రమంలో భాగంగా బావిలో పూటిక తీస్తుండగా పైనున్న క్రేను ఒకేసారిగా ఊడి బావిలో పడింది.దీంతో అందులో పని చేస్తున్న గండికోట ఎల్లయ్యకు బలంగా తాకడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈయనతో పాటు వేల్పుల వెంకటయ్యకు తీవ్ర గాయాలు కాగా మిగతా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. ముల్కనూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి తిరుపతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి విజ్ఞప్తి చేశారు. నర్సిరెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ గురువారం కాకతీయ యూనివర్సిటీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ 2019లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ, అధ్యాపకుల మద్దతుతో ఎమ్మెల్సీగా ఎన్నికైన నర్సిరెడ్డి నాటి నుంచి నేటి వరకు ఉపాధ్యాయ అధ్యాపక గొంతుకగా నిరంతరం పని చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం విద్యాసంస్థల బలోపేతం కోసం శాసనమండలిలో బయట శక్తి వంచన లేకుండా కృషి చేశారని, కేజీబీవీ, యుఆర్ఎస్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగులకు వేసవి సెలవులతో సహా 12నెలలు జీతం వచ్చేలా చేయడంలో తెలంగాణ మొదటి పిఆర్ పి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కూడా వర్తింప చేయడంలో 180రోజుల ప్రసూతి సెలవులు సాధించడంలో ఆయన కృషి చేశారని అన్నారు. బేసిక్ పే సాధన కోసం కృషి చేస్తున్నారని, గత పది సంవత్సరాలుగా మోడల్ స్కూల్లో టీచర్ల సమస్యల పరిష్కారం కోసం, బదిలీలు ఏర్పాటు చేయాలని పోరాటం చేశారని, గురుకుల పాఠశాలలో నూతన నియమకాలు చేపట్టాలని, ప్రభుత్వంపై ఒత్తిడి చేశారని, శ్రమకు తగిన వేతనాలు టైం, టేబుల్ సవరించాలని సకాలంలో వేతనాల చెల్లింపు, ప్రభుత్వ జూనియర్ డిగ్రీ పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్టు లెక్చరర్స్ రెగ్యులరైజేషన్ చేయడంలో, యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం, పోరాటాలు నిర్వహిస్తున్న నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



మహిళల ఆర్థికాభివృద్ధి కోసం నైపుణ్య శిక్షణాభివృద్ధి కేంద్రం

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-దామెర

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం దామెర మండలం ల్యాదెల్ల గ్రామంలోని సాగునీటి పారుదల శాఖకు సంబంధించిన భవనాలను వివిధ శాఖల అధికారులతో కలిసి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులతో కలెక్టర్ అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు ఆసక్తి ఉన్న రంగాల్లో పరిశ్రమలను ఏర్పాటు చేయడంతో పాటు వారికి నైపుణ్యాభివృద్ధిని సాధించేలా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ఇరిగేషన్‌కు చెందిన పాత భవనాలకు మరమ్మతు పనులతో పాటు తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, టాయిలెట్స్, విద్యుత్తు, లైటింగ్, పెయింటింగ్, తదితర పనులు పూర్తి చేసినట్లయితే నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంతో పాటు చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయవచ్చునని పేర్కొన్నారు. మండలంలోని స్వయం సహాయక సంఘాలకు కావాల్సిన శిక్షణ, వనరులను సమకూర్చేందుకు పరిశీలించినట్లు తెలిపారు. వి-హబ్ , పరిశ్రమలు, ఐటి శాఖలతో ఒప్పందం చేసుకుని ఈ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖలు నైపుణ్యాభివద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను తయారు చేయాలని అన్నారు. జనపనార జ్యూట్ సంచుల తయారీ, ఇతర జ్యూట్ ఉత్పత్తులను మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టేందుకు, మహిళలకు మిషన్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, బ్రాండింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కుట్లు అల్లికలు, మగ్గం, రెడీమేడ్ దుస్తుల తయారీ, కంప్యూటర్, తదితర అంశాలలో శిక్షణను ఇచ్చేందుకు ఈ శిక్షణ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో మేన శ్రీను, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పరకాల ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, మండల అభివృద్ధి అధికారి బాలరాజు, ఎంపీడీవో గజ్జల విమల, ఏపీఎం ఝాన్సీ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



లింగనిర్ధారణ నిరోధక చట్టం అమలుకు కృషి చేయాలి

జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ మంజుల

నవతెలంగాణ-దామెర

సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దామెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆత్మకూరు, దామెర ఆరోగ్య కార్యకర్తలకు లింగాధరిత హింస నివారణ, మహిళ రక్షణ చట్టాలపై శిక్షణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మంజుల పాల్గొని మాట్లాడారు. సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నా లింగ వివక్షకు గురి అవుతున్నారని, పురుష అధికృత గల సమాజంలో మహిళలకు, బాలికలకు లింగ వివక్షతతో కూడిన ఆచార కట్టుబాట్లతో అనేక రకాల హింసకు గురి అవుతున్నారని అన్నారు. ఆశా కార్యకర్తలు గ్రామాలలో గర్భిణులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పుట్టబోయేది బిడ్డ ఆడ,మగ అని తెలుసుకోవడానికి లింగ నిర్ధారణ పరీక్షలు చేసుకుంటున్నారని, అది చట్ట రీత్యా నేరం అనేది వారికి తెలియజేయాలన్నారు.సర్వోదయ సంస్థ కార్యదర్శి డా.పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ 20 సంవత్సరాలనుండి హింసకు గురి అవుతున్న మహిళలకు మహిళా సహాయక కేంద్రాల ద్వారా సుమారు 27000 ల కుటుంబాలను విచ్చిన్నం కాకుండా, అత్యవసర సేవలను అందించి బాధిత మహిళలకు అండగా నిలిచిందని అన్నారు. సర్వోదయ సంస్థ హన్మకొండ మరియు వరంగల్ జిల్లలో సఖి వన్, స్టాప్ కేంద్రాలను 24గంటలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళా సాధికారతకు మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచితంగా వత్తినైపుణ్య శిక్షణలు టైలరింగ్ మరియు కంప్యూటర్స్ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించిందని అన్నారు. ఒంటరి మహిళలు, వితంతువుల జీవన ఉపాధి మెరుగు పరచడానికి వడ్డీ లేని రుణాలను అందించి సూక్ష్మ మరియు పరిశ్రమలు ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి హన్మకొండ మాస్ మీడియా అధికారి మాట్లాడుతూ మహిళ సంరక్షణ గురించి మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ కోసం అవగాహనా, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సర్వో దయ సంస్థ సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమ సమన్వయకర్త అడ్వకేట్ రవిమాట్లాడుతూ మహిళా రక్షణ చట్టాలు,ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించారు. చట్టాలు అమలు కు అందరూ కలసి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్వోదయ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్, సభ్యులు ఇందిరా, రవీందర్, శ్రీలత, సఖి కేస్ వర్కర్ భారతి, తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఐసిలో క్లాస్ 3-4 క్యాడర్లలో నియామకాలు చేపట్టాలి

ఎల్ఐసీ ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-నక్కలగుట్ట

ఎల్ఐసిలో సత్వరమే క్లాస్ 3-4 క్యాడర్లలో నియామకాలు చేపట్టాలని ఐసీఇఏ వరంగల్ డివిజన్ అధ్యక్షుడు బి శ్రీహరి అన్నారు. గురువారం వరంగల్ డివిజన్ ఐసీఈయూ ఆధ్వర్యంలో స్థానిక బాలసముద్రం, హనుమకొండలోని ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు కార్యాలయంలో గురువారం ఉద్యోగులు విధులు బహిష్కరించి లంచ్‌కు ముందు ఒక గంట సమ్మె చేశారు. ఈ సందర్భంగా ఐసీఇఏ వరంగల్ డివిజన్ అధ్యక్షుడు బి శ్రీహరి మాట్లాడుతూ ఎల్ఐసిలో సత్వరమే క్లాస్ 3-4 క్యాడర్లలో నియామకాలు చేపట్టడం వల్ల ఈ పోటీ ప్రపంచంలోని కస్టమర్ల అనుగుణంగా మెరుగుగా పని చేయడానికి వీలవుతుందన్నారు. ఐసీఇఏ వరంగల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం ప్రభాకర్ మాట్లాడుతూ ఎల్ఐసి-2020 నోటిఫికేషన్ ద్వారా వెలువరించిన ఎనిమిది వేలమంది ఖాళీలను భర్తీ చేయాల్సి ఉండగా, వివిధ కారణాలతో 2700 అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయలేదని, వీటితో పాటు ఎల్ఐసిలో ఏర్పడ్డ వేలాది క్లాస్-3అండ్ 4 ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏ ఐ ఐ ఇ ఏ),1951లో కార్మిక సంఘంగా ఆవిర్భవించి, ఎల్ఐసి జాతీయకరణ ఉద్యమాన్ని నడిపి విజయం సాధించిందని తెలిపారు. క్లాస్ త్రీ అండ్ ఫోర్ క్యాడర్‌లలోని మెజారిటీ 87శాతం ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక సంఘం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అని తెలిపారు. ఎల్ఐసి సంస్థ ఆర్థిక పటిష్టత కోసం అహర్నిశలు పోరాడుతూ, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు పాటు పడుతున్న ఏఐఐఈఏను గుర్తింపు సంఘంగా ఎల్ఐసి యాజమాన్యం గుర్తించాలని ప్రధాన కార్యదర్శి ఎం ప్రభాకర్ డిమాండ్ చేశారు.వరంగల్ డివిజన్,జాయింట్ సెక్రటరీ కె నాగభూషణం, వి కళ్యాణి, ఉమెన్స్ సబ్ కమిటీ కన్వీనర్ అమ్మాజీ మాట్లాడారు. ఈ సమ్మె కార్యక్రమానికి డిఓ బేస్ యూనిట్ అధ్యక్షురాలు సంధ్యారాణి అధ్యక్షతవహించగా ఈ సమ్మెలో వరంగల్ డిఓ బేస్ యూనిట్ కార్యదర్శి శ్రీమికర్‌రెడ్డి, ఐసీఇఏ వరంగల్ డివిజన్ కోశాధికారి రేష్మ , సీనియర్ రవీందర్‌రావు, కామ్రేడ్ కవిత రవిరాజ్, పద్మజ, సుమ, స్వరూపారాణి, రేణుక, వెంకటరమణ, మోడెం వెంకటేశ్వర్లు, పాపిరెడ్డి, శీలం యాదగిరి, సుధాకర్, శ్యాంసుందర్ ఇతర సీనియర్ పాల్గొన్నారు.



అక్షర చిట్ ఫండ్ ఎదుట బాధితుల ఆందోళన

చైర్మన్ పేరాల శ్రీనివాసరావును వెంటనే అరెస్టు చేయాలి

బాధితుల నిరాహార నిరసన దీక్ష

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కూలి నాలి చేసి రూపాయి రూపాయి పోగు చేసి చిట్టి వేస్తే లక్షలాది రూపాయలు తమకు ఇవ్వకుండా మోసం చేస్తున్నా అక్షర చిట్ ఫండ్స్ చైర్మన్ పేరాల శ్రీనివాసరావుపై వెంటనే చర్యలు తీసుకుని తమ డబ్బులు తమకు ఇప్పించాలని గురువారం హనుమకొండ అక్షర చిట్ ఫండ్స్ ప్రధాన కార్యాలయం ముందు బాధితులు నిరవధిక సమ్మె నిర్వహించారు. అనంతరం డప్పు సప్పులతో నిరసన వ్యక్తం చేసి ర్యాలీగా పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసేందుకు పోలీస్ కమిషనరేట్‌కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అక్షర చిట్ ఫండ్, బాధితులు మాట్లాడుతూ అక్షర చిట్ ఫండ్ యజమాని పేరాల శ్రీనివాసరావు డైరెక్టర్ పి శ్రీవిద్య, కొండలరావు, రాజేందర్‌లను వెంటనే అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత మూడేండ్లుగా చిట్టీ డబ్బులు డిపాజిట్ డబ్బులు ఇవ్వకుండా చెల్లని చెక్కులు ఇచ్చి మోసం చేస్తున్నారని అన్నారు. అతని బ్యాంక్ ఖాతాలను, స్థిరాస్తులను తక్షణమే జప్తు చేయాలని సీపీని కోరారు. ఈ కార్యక్రమంలో అక్షర చిట్ ఫండ్ బాధితులు, కాలువల ఎల్లయ్య, బైరి శ్రీనివాస్, స్వామి, అంజద్, తదితర బాధితులు పాల్గొన్నారు.



సీఎం నిర్లక్ష్యం వల్లే రాజలింగమూర్తి హత్య

తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలి

ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఏ పాల్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భూపాలపల్లిలో రాజాలింగమూర్తి హత్య పూర్తిగా రేవంత్‌రెడ్డి ఫెయిల్యూర్ వల్లనే జరిగిందని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఏ పాల్ ఆరోపించారు. గురువారం హనుమకొండ కాకతీయ హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కేఏ పాల్ మాట్లా డుతూ తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి హోమ్ మినిస్టర్ నియమించక పోవడం వల్ల తెలంగా ణలో శాంతి భద్రతలు దెబ్బతింటున్నాయని అన్నారు. మెగా కృష్ణారెడ్డి లక్షా15వేల కోట్ల అవినీతి మీద పోరాడుతున్న రాజలింగమూర్తి హత్యకు గురికావడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. మెగా కృష్ణారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యంత సన్నిహితులు కాబట్టి వీళ్ల ఇద్దరి అవినీతి మీద సిబిఐ ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే రాజలింగంమూర్తి కుటుంబానికి రేవంత్‌రెడ్డి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలన్నారు. బిజెపిలో ఉన్న బండి సంజయ్, ఈటెల రాజేందర్‌తో పాటు వివిధ పార్టీల్లో పని చేస్తున్న బానిసలైన బీసీలందరూ తనతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.



రుద్రాక్షల ప్రదర్శన ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మహాశివరాత్రి సందర్భంగా హనంకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో రుద్రాక్ష మాలల ప్రదర్శన, అమ్మకాలు ఏర్పాటు చేశారు. తెలంగాణ అర్చక ఉద్యోగ ఐకాస చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రద ర్శనను ప్రారంభించారు. ఏకముఖ రుద్రాక్ష నుంచి 21ముఖముల వరకు అందుబాటులో ఉంచామని నిర్వాహకుడు దుర్గాప్రసాద్ తెలిపారు. పేరు, జన్మ నక్షత్రాన్ని ఉచితంగా పరిశీలించి భక్తులు ధరించాల్సిన రుద్రాక్షల గురించి వివరిస్తామన్నారు. ఈ నెల 26 వరకు స్టాల్ కొనసాగిస్తామని నిర్వాహకుడు దుర్గాప్రసాద్ తెలిపారు.



సంతాజీకి ఘన సన్మానం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సుకినే సంతాజీని గురువారం గురువారం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆరె కులస్తుల కోసం హైదరాబాద్‌లో కేటాయించిన భూమి రక్షణకు సంతాజీ శక్తి వచన లేకుండా కృషి చేశారని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు సమస్యను తీసుకెళ్లి రూ.కోట్ల విలువైన భూమిని కాపాడిన కార్యదక్షుడు సంతాజీ అని కొనియాడారు. సంతాజి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆరే సంక్షేమ సంఘం నాయకులు ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం నాయకులు సుకినె సుధాకర్ రావు, అంబిరు శ్రీనివాస్, రవీందర్ హింగే, ఎనకమూరి బిక్షపతి, బూర్గుల రామారావు, కరట్ల పల్లి నగేష్, కదం రాజు, బిజెపి ఎల్కతుర్తి మండలాధ్యక్షుడు మంతుర్తీ శ్రీకాంత్ పాల్గొన్నారు.



జాతీయ సెమినార్‌కు ముఖ్య ఉపన్యాసకులుగా ప్రొఫెసర్ జి హరగోపాల్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగంలో ఆధ్వర్యంలో మార్చి 21, 22న భారతీయ సమాజంలో సంకీర్ణ రాజకీయాలు సామాజిక పరిస్థితి"అనే అంశంపై జరిగే జాతీయ సెమినార్ ప్రారంభ సమావేశానికి ముఖ్య ఉపన్యాసకులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ ఆహ్వానించినట్లు కె.యు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ తెలిపారు. గురువారం హైదరాబాదులో ప్రొఫెసర్ జి.హరగోపాల్ వద్దకు వెళ్లి ఆహ్వాన బ్రోచర్ అందజేశారు. ప్రొఫెసర్ జి.హరగోపాల్ తప్పకుండా జాతీయ సెమి నార్‌కు హాజరవుతానని అన్నారని డాక్టర్ సంకినేని వెంకట్ తెలి పారు. ఈ ఆహ్వాన పత్రిక అందజేసిన కార్యక్రమంలో రాజనీతిశాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ,డాక్టర్ వాడపల్లి నాగరాజు, రీసెర్చ్ స్కాలర్స్ అంకెళ్ల శంకర్, వినోద్ పాల్గొన్నారు.

ఎన్‌వైకే ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

యువ చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ధరావత్ రాజేందర్‌నాయక్ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్ర వరంగల్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, సూపర్డెంట్ భానోత్ దేవిలాల్ ఆదేశాల మేరకు గురువారం లింగ సమానత్వం, స్వదేశీ ప్రజలు వలసదారులు హక్కులను ప్రోత్సహించడానికి ఫిబ్రవరి 20న ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ ప్రభుత్వ కాకతీయ డిగ్రీ కళాశాలలో గురువారం సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలైన టీ. చరణ్ ప్రథమ, రవళి ద్వితీయ, నర్మదా తృతీయ బహుమతులు ప్రభుత్వ కాకతీయ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జి రాజారెడ్డి, డాక్టర్ వినోద్‌రావు, ఎన్ఎస్ఎస్ డాక్టర్ సీతారాములు, ఎన్ఎస్ఎస్ డాక్టర్ ఎం రవీందర్, డాక్టర్ రామ్ రెడ్డి, శ్రీనివాస్ అతిథులుగా పాల్గొని బహుమతులను అందజేశారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

నవతెలంగాణ-వేలేరు

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం రాత్రి మండల కేంద్రంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్‌ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో శ్రీ శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వరికోలు రాజేష్, ఉపాధ్యక్షులు బంక శ్రీనివాస్, కార్యదర్శి ఇట్టబోయిన రమేష్, సంయుక్త కార్యదర్శి స్వరాజ్ రెడ్డి, డైరెక్టర్లు రాజు, రమేష్, అనిల్, యూత్ అసోసియేషన్ సభ్యులు, వేలేరు మండలంలోని వివిధ గ్రామాల యూత్ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని జడ్పిహెచ్.ఎస్ హై స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేశారు భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా పే బ్యాక్ సొసైటీ నినాదంతో పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరుముళ్ల ఎల్లస్వామి, బీసీ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శంకర్‌గౌడ్, దూడపాక దుర్గయ్య, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్, ఇంజపెల్లి రవికుమార్, బొల్లి రమేష్ ఉపాధ్యాయులు ఇన్చార్జి ప్రిన్సిపాల్ భరత్, కుమార్, శ్రీనివాస్, రాంబాబు, షకీరాబేగం, సరిత, కుమారస్వామి, సదానందం, ముస్తాక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల ప్రెస్‌క్లబ్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చిట్యాల



మండల కేంద్రంలోని చిట్యాల ప్రెస్ కార్యాలయంలో శుక్రవారం 10గంటలకు ప్రెస్ సర్వ సభ్య సమావేశం నిర్వహించబడుతుందని చిట్యాల ప్రెస్ అధ్యక్షులు కొత్తపెల్లి రామచంద్రమూర్తి తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న కమిటీ విజయవంతంగా ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా ముందుగా అనుకున్న ప్రకారంగా సంఘం లావాదేవీలు, క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు ఈ సమావేశంలో సభ్యులందరికీ వివరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ సభ్యులందరితో పాటు సీనియర్ జర్నలిస్టులు, ప్రధాన పార్టీల నాయకులు హాజరవుతున్నారు. సమావేశం అనంతరం నూతన బాడీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కాట్రేవుల ఐలయ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రాజలింగమూర్తి హత్యను సిబిసిఐడితో విచారణ చేయిస్తాం

దోషులు ఎంతటివారైనా శిక్షించాలి

హత్య రాజకీయాలు పునరావృతం కాకూడదు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మాజీ కౌన్సిలర్ భర్త నాగవల్లి రాజలింగమూర్తి హత్యపై ప్రభుత్వం ద్వారా సమగ్ర సిబి సిఐడితో విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించేలా చర్యలు చేపడతామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్య నారాయణరావు మాట్లాడుతూ.. భూతగాధ హత్యలైన లేదా రాజకీయ హత్యలైన చంపడం అనేది సరైనది కాదని పూర్తిగా చట్ట విరుద్ధమన్నారు. సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో అనేకమార్గాలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికే నాగవల్లి రాజలింగమూర్తితో భూతగాధ ఉన్న నిందితులు తండ్రి కొడుకులు పోలీసుల అదుపులో ఉన్నారని, మిగిలిన ఇంకో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ చేస్తే విషయాలు బయటికి వస్తాయని అన్నారు. దోషులు ఎవరు అనేది తెలుస్తుందని, ప్రశాంతంగా ఉన్న భూపాలపల్లిలో హత్యా రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. 15వ వార్డు కౌన్సిలర్ భర్త రాజలింగమూర్తి హత్య వెనుక దోషులు ఎంతటివారైనా శిక్షించాలని, ఈ హత్యపై పోలీసులు సమగ్ర విచారణ చేయాలని వెంటనే దోషులను గుర్తించి శిక్షపడేలా చూడాలన్నారు.విచారణలో పూర్తి వాస్తవాలు బయటకు రాకపోతే ప్రభుత్వం నుండి సిబిసిఐడితో విచారణ విచారణ జరిపించి దోషులకు శిక్ష పడే విధంగా చూస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఇలాంటి హత్య రాజకీయాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.

పోడు రైతులపై ఫారెస్ట్ అధికారుల దాడులు హేయమైన చర్య

భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామంలో ఫారెస్ట్ అధికారులు రైతులపై చేసిన దాడి హేయమైన చర్య అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. అజంనగర్‌లో గత 40 ఏళ్లుగా పోడు భూముల్లో రైతులు సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని, అలాంటి రైతుల భూములపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఏంటని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఆజంనగర్‌లో 150 మంది ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది కలిసి 50మంది పోడు చేసుకుంటున్న రైతులపై విచక్షణారహితంగా కొట్టి, స్పృహ తప్పిపోయేలా చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ, ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా వ్యవహరిస్తున్న భూపాలపల్లి డిఎఫ్ఓ తీరు మార్చుకోవాలని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తీరు మార్చుకొని రైతుల కొరకు పని చేయాలన్నారు.ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు అంతా ఉన్నది ప్రజల కొరకేనని, అధికారులు ప్రజలను, రైతులను ఇబ్బంది పెట్టరాదని అన్నారు. అధికారులు రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని రైతులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే సత్యనారాయణరావు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పిప్పాల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన హమాలీ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ చిట్యాల

మండల కేంద్రంలో సివిల్ సప్లై గోదాం హమాలి కార్మికుడు ఆరెపెల్లి ఎల్లయ్య మృతి చెందగా గురువారం వారి కుటుంబాన్ని పౌరసరఫార్ల సంస్థ జిల్లా మేనేజర్ పి రాములు, ఆఫీస్ సూపరిండెంట్ గంగాధర రాజు పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు సరిగోమ్ముల సురేష్, కట్కూరి కుమార్,శిలపాక నాగరాజు పాల్గొన్నారు.


చిద్రమవుతున్న నేషనల్ హైవే

వేసిన నాలుగు రోజులకే పగిలిపోతున్న తారు

నాసిరకానికి నిదర్శనం పటేల్ కన్స్ట్రక్షన్

వెచ్చించిన నాలుగున్నర కోట్లు వృథా

నవతెలంగాణ- ఏటూరు నాగారం ఐటీడీఏ



నేషనల్ హైవే రోడ్ పూర్తిగా ధ్వంసం కావడంతో రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. నాసిరకానికి నాణ్యత లోపానికి కాంట్రాక్టర్ చేపట్టిన పనులు నిదర్శనంగా మారాయి. ములుగు జిల్లాలోని నేషనల్ హైవే రహ రహదారులు గుంతలుగా ఏర్పడి పూర్తి అధ్వానంగా మరి ప్రమాదాలకు నిలయంగా ఏర్పడ్డాయి. కొన్ని నెలల క్రితం ఈ రోడ్డుపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు కారులో ప్రయాణించే వారికి నిత్యం ప్రమాదాలు ఏర్పడి ఎంతమంది ప్రాణాలు విడిచిన సంఘటనలు ఉన్నాయి. కాగా రాష్ట్ర ప్రభుత్వం రోడ్డును పునర్ నిర్మించడానికి నాలుగున్నర కోట్ల రూపాయలను కేటాయించింది. ములుగు జిల్లాలోని తాడ్వాయి నుండి ఎటూర్ నాగారం వరకు తాడువాయి నుండి ఎటూర్ నాగారం చెక్‌పోస్ట్ వరకు ఉన్న రహదారి పైన తార వేస్తూ వచ్చారు. కానీ రహదారిపై వెళ్లే వాహనాలకు వేసిన తారు నాణ్యతంగా లేకపోవడంతో ముక్కలుగా మరి పూర్తిగా లేచిపోయింది. కొన్ని ప్రదేశాల్లో పెద్ద పెద్ద గోతులు కూడా ఏర్పడ్డాయి గతంలో ఉన్న పాత రెండు కంటే నూతనంగా నిర్మించిన రహదారి పూర్తిగా ధ్వంసమై కనిపిస్తుంది.

ప్రాణ సంకటంగా మారిన జాతీయ రహదారి

తాడువాయి నుండి ఎటూర్ నాగారం వరకు టు వే రహదారి కావడంతో ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తూ ఉంటాయి. రాత్రి వేళల్లోనైతే చిన్న వాహనాలపై ప్రయాణించే వారు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని వారి గమ్యానికి చేరుకోవాల్సి ఉంటుంది. కానీ గతంలో ఎలాగైతే ప్రయాణికులు భయపడుతూ ప్రయాణించారో ప్రస్తుతం నిర్మించిన రహదారి అంతకంటే అధ్వానంగా ఉండడంతో ప్రయాణికులకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. ఇదేం రహదారి అంటూ కాంట్రాక్టర్‌కు చివాట్లు పెడుతున్నారు.

ధ్వంసమైన రోడ్డుపై నాణ్యత లోపించకుండా తారును వేసి తిరిగి పునర్ నిర్మించాలి. పూర్తిగా పోయిన ప్రదేశాల్లో రోడ్డును మొత్తం తొలగించి నూతన రోడ్డును వేయాల్సి ఉంటుంది. కానీ పనులు దక్కించుకున్న పటేల్ కన్స్ట్రక్షన్ యజమాన్యం నిర్లక్ష్యంతో నాసిరకం పనులకు ఒడిగట్టారు.

పోలీసులకు మళ్లీ పని మొదలైంది

జాతీయ రహదారిపై పూర్తిగా గుంతలు ఏర్పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గమనించిన స్థానిక సిఐ శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్ కొన్ని నెలల క్రితం ఎటూర్ నాగారం నుండి చిన్నబోయిన పెళ్లి వరకు, ఎటూర్ నాగారం నుండి కమలాపురం వరకు రోడ్లపై పల్లమార్లు గుంతలు పూడ్చి ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చేశారు. అయితే విషయాన్ని గమనించిన మంత్రి సీతక్క రోడ్లను పునర్ నిర్మించడానికి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కాగా ప్రభుత్వం నాలుగున్నర కోట్లను కేటాయించింది .అయితే పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నాసి రకం పనులకు తావివ్వడంతో రోడ్లు తిరిగి పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. రోడ్ల పనితీరుపై పోలీస్ యంత్రాంగం మళ్లీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాంట్రాక్టర్ తో మళ్లీ మరమ్మతు చేయిస్తాం

తాడువాయి నుండి ఎటూర్ నాగారం వరకు ధ్వంస మైన రోడ్డును నిర్మించడానికి ప్రభుత్వం నాలుగున్నర కోట్లు కేటాయించింది.రోడ్డుపై నూతనంగా తారు వేయడానికి పటేల్ కన్స్ట్రక్షన్ యాజమాన్యం పనులను దక్కించుకుంది. అయితే కొన్ని ప్రదేశాల్లో రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడం గుంతలు ఏర్పడడం ఏర్పడిందన్నారు. తిరిగి నూతనంగా పనులను కాంట్రాక్టర్ తో మళ్లీ చేయిస్తాం.

ఎన్‌హెచ్ డీఈ కుమారస్వామి



సామాజిక న్యాయంపై అవగాహన పెంచుకోవాలి

జిల్లా బాలల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ డి సంజీవ

నవతెలంగాణ-గోవిందరావుపేట

సామాజిక న్యాయంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ములుగు జిల్లా బాలల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ డి సంజీవ అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామంలోని కస్తూరిబాగాంధీ బాలిక విద్యాలయంలో, యువతరం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెహ్రూ యువకేంద్ర వారి సహకారంతో 'అంతర్జాతీయ సామాజిక న్యాయం' అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా బాలల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ డి.సంజీవ హాజరై సామజిక న్యాయ భద్రత మనం ఎలా ఉపయోగించుకోవాలి, గురించి, విద్యాహక్కు చట్టం గురించి బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి, బాలకార్మికుల చట్టాల గురించి, ఆస్తిహక్కు చట్టం గురించి, పోక్సో చట్టం గురించి, పిల్లలు బాధ్యతయుతంగా గౌరవ మర్యాదలతో మెలగాలని మరియు ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యువతరం యూత్ ప్రతినిధి బండారి అనిల్‌కుమార్ మాట్లాడుతు విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకొని దానికి అనువైన మార్గంలో చదలవాలని, చేప్పారు,ఈ కార్యక్రమంలో కళాశాల స్పెషల్ ఆఫీసర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని చెప్పారు పాల్గొన్నారు, వరల్డ్ సోషల్ జస్టిస్ 'అనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.



మాడ జగ్గారావు మృతి బాధాకరం

మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ద్విచక్ర వాహన ప్రమాదంలో మాడ జగ్గారావు మృతి చెందడం బాధాకరమని మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో మృతుడు జగ్గారావు పార్థివదహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాసాచారి, ఎంపిటిసి లావుడియా రామచందర్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ రేఖ కళ్యాణి, ఎండి అజీజ్, ఇరుప విజయ, గజ్జి ఏలేందర్, మీడుదల వెంకన్న, గజ్జి సింహాద్రి, నదునూరి మధు, మంచికలపూడి పరశురాం, సంతోష్ తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలో రెండు నెలల క్రితం రోడ్డు పక్కన గుర్తుతెలియని సుమారు 75 సంవత్సరాల వద్ధురాలు అనారోగ్యంతో బాధ పడుతుండగా తాడ్వాయి పోలీసులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో వృద్ధురాలు ఎంజీఎంలో మృతి చెందినట్టు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈమె ఫోటో ఆధారంగా తెలిసినవారు ఆమెను గుర్తించి తాడ్వాయి పోలీస్ స్టేషన్ 8712670088నంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

కార్పొరేట్లపై నాలుగు శాతం సంపద పన్ను వేయాలి

నిరుపేదలపై భారాలు తగ్గించాలి..

సిఐటియు జిల్లా అధ్యక్షుడు బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి



కార్పొరేట్లపై నాలుగు శాతం సంపదపన్నువేసి, నిరుపేదలపై భారాలు తగ్గించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు బందు సాయిలు డిమాండ్ చేశారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ శ్రామిక భవన్ లో జరిగిన ప్రజా సంఘాల సదస్సు కు సిఐటియు జిల్లా అధ్యక్షుడు బందు సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. కార్పొరేట్లకు మేలు చేసేలా, సామాన్యులపై మరింత భారాలు మోపేలా బడ్జెట్ ప్రకటించిన మోడీ సర్కార్‌పై యుద్ధం ప్రకటిస్తున్నామన్నారు.30 కోట్ల మంది ఉపాధి కూలీలకు రూ.2 లక్షల కోట్లు ఎందుకు కేటాయించలేదన్నారు.కనీస వేతనం రూ.26 వేలు ఈ దేశంలో ఉండకూడదా అని ప్రశ్నించారు? దాని కోసం సమ్మెలు చేయాలా? కార్మికుల ప్రయోజనాలు పట్టవా? కార్మికులను పట్టించుకోని బడ్జెట్ ఎందుకు? కార్మికులంతా గమ్ముగా ఉండటం వల్లనే పాలకులు ఇష్టమొచ్చినట్లు చేస్తూ పోతున్నారన్నారు. రైతులను కూలీలుగా మార్చేందుకు,వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు రూ.10వేల కోట్లను తగ్గించారనీ,సబ్సిడీలను కుదించారని వివరించారు. రైతులు,కార్మికులు,కూలీలకు వ్యతిరేకంగా ఉంటే ఇది ప్రజా బడ్జెట్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఒక్క శాతం కార్పొరేట్ల చేతుల్లో 40 శాతం దేశసంపద పోగుబడుతుంటే ఇంకెన్నాళ్లు చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదన్నారు. అడిగారు.తిరగబడి గర్జిస్తే ఆ డబ్బంతా పేదల చేతుల్లోకి వస్తుందన్నారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలకు ఈ బడ్జెట్‌లో సరిగా కేటాయింపులు లేవన్నారు. 16శాతం దళితులకు ఐదు శాతం కేటాయించడమేంటి? వారికి దక్కాల్సిన 11శాతాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం.రాజేందర్ మాట్లాడుతూ..కేంద్ర బడ్జెట్‌లో ఆదివాసీ గిరిజన యూనివర్సిటీకి నిధులు ఏవని నిలదీశారు.ఆదివాసీ గిరిజనులకు 2023 కేంద్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధులను జాతీయ రహదారుల నిర్మాణం కోసం మళ్లించడమేంటని ప్రశ్నించారు. 2024లో ఆదివాసీ గిరిజనులకు రూ.17 వేల కోట్లు కేటాయిస్తే..దాన్నీ ఖర్చుపెట్టలేదని విమర్శించారు.జనాభా నిష్పతి ప్రకారం బడ్జెట్ కేటాయింపులు లేవని, మొత్తంగా ఆదివాసుల మనుగడనే ప్రశ్నార్థకం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని న్నారు. ఈ సదస్సుకు ప్రజా సంఘాల అధ్యక్షులు చింతల రజనీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, ఐద్వా జిల్లా అధ్యక్షులు వంగాల విజయలక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి చెన్నూరి రమేష్,ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అత్కూరి శ్రీకాంత్, ఐద్వా జిల్లా కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు కుమార్, సిపిఎం నాయకులు వెలిశెట్టి రాజయ్య గడప శేఖర్, నవీన్ ,ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు బిల్లం శరత్,కాపుల విజయ్ , పాగే పొట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట నిఘా ఉంచాలి

-మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్

ఇసుక క్వారీల తనిఖీ

నవతెలంగాణ-కాళేశ్వరం/మహాదేవపూర్



ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట నిఘా ఉంచాలని మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్ అన్నారు. గురువారం మహాదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్, ఎల్కేశ్వరం, అన్నారం, పలుగుల,పూసుకు పల్లి, ముద్దుల పల్లి లలో ఇసుక రీచ్‌లను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24/7 ఇసుక కోసం ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈ సేవల ద్వారా ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా ఇసుక లభించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. రీచ్‌లలో ఇసుక తీయు కార్యకలాపాలను సమీక్షించడంతో పాటు, ప్రతి రోజు ఎన్ని టన్నుల ఇసుక తీస్తున్నారని, రవాణా జరుగుతుందని టీఎస్ ఎండిసి, మైనింగ్ అధికారులను అడిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 24/7 ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఇసుక కొరత లేకుండా బుకింగ్ చేయడానికి అవకాశం కల్పించామని తెలిపారు. ఆయా ఏరియాల్లో ఇసుక స్టాకు, గోదావరిలో ఇసుక తీసే విధానాన్ని పరిశీలించారు. స్టాకు పాయింట్, రీచ్‌లకు వచ్చు వాహనాలు,లోడింగ్‌తో వెళ్లే మార్గాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయడానికి సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్, సోలార్ యూనిట్లు ఏర్పాటు ద్వారా విద్యుత్తు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. రోజు వారీగా ఎంత ఇసుక రవాణా జరుగుతుందనే వివరాలు అడిగి తెలుసుకున్న కార్యదర్శి 8నుండి 10వేల మెట్రిక్ టన్నులకు పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాహనాలు నిలుపుదల చేయడం వల్ల రైతులకు, ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని రవాణాను నియంత్రణ చేసేందుకు ఇసుక స్టాక్ ఏర్పాటుకు అలాగే వాహనాలు నిపుదలకు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇసుక కొరత రాకుండా రాష్ట్రవ్యాప్తంగా నూతన ఇసుక రీచ్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇసుక కొరత రాకుండా స్టాక్ నిల్వలు పెంచి ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గోదావరి నుండి ఇసుక తీయటానికి యంత్రాలను పెంచాలని ఆయన సూచించారు. ఇసుక రవాణాకు నిర్దేశించిన అదనంగా 3గంటలు కేటాయిస్తామని నిర్దేశించిన లక్ష్యం మేర ఇసుక రవాణ చేయాలని ఆయన ఆదేశించారు. నిర్దేశించిన స్టాకు ప్రకారం ఇసుక తరలించేందుకు వాహనాలుకు అనుమతి ఇవ్వాలని తెలిపారు. కాంట్రాక్టురుకు కమిషన్ చెల్లింపు లు క్రమం తప్పకుండా చెల్లిస్తామని ఇసుక తీయుటకు అదనపు యంత్రాలు ఏర్పాటు చేయాలని, ఇసుక నిల్వలు పెంచాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. లారీలు కాంటా వేసేందుకు అదనపు వేయింగ్ మిషన్ ఏర్పాటు చేయాల్సి ఉన్నదని, ప్రత్యామ్నయంగా ప్రయివేటు వేయింగ్ మిషన్‌ను వినియోగించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో టిజి ఎంఐడిసి విసి అండ్ ఎండి సుశీల్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, టీఎస్ఎం ఐడిసి పిఓ రంగారెడ్డి, మైనింగ్ ఎడి జయరాజు, తహసీల్దార్ ప్రహ్లాద రాథోడ్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ పాల్గొన్నారు.

ఇసుక రవాణా పై ప్రత్యేక నిఘా : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. ఇసుక రవాణా, లభ్యతపై కఠినమైన నిఘాతో అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. వాహనాలు రద్దీ నియంత్రణకు, నిలిపి ఉంచకుండా వాహనాలు నియంత్రణ చేసేందుకు ఆన్‌లైన్ బుకింగ్ ప్రకారం క్రమపద్ధతిలో వాహనాలు రీచ్‌కు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెకింగ్ పాయింట్ ఏర్పాటుతో నిశిత పరిశీలన చేస్తున్నట్టు తెలిపారు.

ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలి

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటప్ప

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



నర్సిరెడ్డి నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధి అని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటప్ప తెలిపారు.ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని కోరారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు పాఠశాలలు సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలుపై మాట్లాడారు.. నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని,ఇంకెవరు గెలిచినా తక్షణమే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, ఓటర్ ఓడిపోతారని అన్నారు.నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని, వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని అన్నారు. మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. అనంతరం ఆలేరులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిల్లో అమలు జరగడం లేదన్నారు.రెండేళ్ళుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, జిపిఎఫ్, జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇకుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వీసు నిబంధనలు రూపొందించి డిఈఓ,డిప్యూటీ ఇఒ,ఎంఈఒ, డైట్,బిఈడి కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలని, గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, కెజిబివి ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని,కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నక్క తిరుపతి, ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి సీనియర్ నాయకులు మార్త రాజేందర్, వేల్పుల రాజు, రఘుపాల్, శ్రీనివాస్, రఫీ, కోటిలింగం పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాల స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం రోజున స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఫ్యామిలీ బ్లూమ్ అనే కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించి,తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చీరాల అనిల్ మాట్లాడుతూ... ఇప్పటి తరం విద్యార్థులలో తల్లిదండ్రుల పట్ల, కుటుంబం పట్ల అశ్రద్ధ ఉన్న నేపథ్యంలో పిల్లలు కుటుంబంతో ఎలాంటి అనుబంధాలు కలిగి ఉండాలో ఇంట్లో ఉన్న పెద్దలపట్ల వద్ధుల పట్ల ఇలా గౌరవంగా మెలగాలో తద్వారా సమాజానికి కలిగే మేలును, విద్యార్థి బంగారు భవిష్యత్తును గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని, పిల్లలలో ఉన్నత మానవతా విలువలకు, ఆత్మీయ అనురాగాలకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్,డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీజిఎం చేతన్ పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల్లో అదనపు వసూళ్లు చేయొద్దు

ఈడీఎం శ్రీకాంత్

నవతెలంగాణ-చిట్యాల



ప్రజలకు వినియోగదారులకు సేవలందించే మీ సేవా కేంద్రాల సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు. గురువారం మొగుల్లపల్లి, చిట్యాల మండల కేంద్రాలలో మీ సేవ కేంద్రాలని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు.ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు చెప్పారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యం తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మిర్వహకులను ఆదేశించారు.

సీపీఐ(ఎం) నాయకులకు ఆహ్వానం..

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

సీపీఐ(ఎం) పార్టీ పాల కుర్తి మండల నాయకులు సోమసత్యం మార్చి 2న పాలకుర్తిలో జరగనున్న తన కుమారుని పెండ్లి పత్రికను సీపీఎం పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగరాపు రమేష్, ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరిలకు అందజేసి వివాహానికి హాజరై అయి నూతన వధూ వరులను ఆశీర్వదించాలని కోరారు.



విద్యార్థులకు ఆల్ఇన్‌వన్‌లు అందజేత

నవతెలంగాణ- జఫర్‌గడ్



మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి చదువుతున్న 33 మంది విద్యార్థినీ విద్యార్థులకు వీజీఎస్ ఆల్ ఇన్ వన్ గైడ్స్‌ను చైత్ర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెల్లంకొండ సునీత కృష్ణారెడ్డి ల కుమారుడు శశిధర్‌రెడ్డి రూ.పదివేల 10000 ఆర్థిక సహాయంతో ఉప్పుగల్లు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరహాత్ కౌసర్, బెల్లంకొండ సునీత కృష్ణారెడ్డి, గాదెపాక భాస్కర్, ఉపాధ్యాయ బందం వెంకటపతి, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేందర్, కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



వేసవి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి

పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం తగదు

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎంపిడిఓలు, ఎంఈఓలు, ఈఈలు, ఏఈలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులతో తాగునీరు, ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్లు, పారిశుద్ధ్య నిర్వహణ, పన్ను వసూళ్లపై జూమ్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఎల్1, ఎల్2, ఎల్3 జాబితాలోని కుటుంబాల వివరాలను మరోసారి నిశితంగా పరిశీలించాలని, తుది జాబితాను ఈ నెల 28లోగా పూర్తిచేసి ఇవ్వాలని, అర్హులైన నిరుపేదలకు ఈ ఇందిరమ్మ ఇళ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు. వచ్చే వేసవి కాలం దష్ట్యా సాగు, తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, ఇందుకు సంబంధించి గ్రామాల వారీగా తాగునీటి కార్యాచరణ ప్రణాళికను ఈ నెల 28లోపు సిద్ధం చేయాలని, బోరు బావుల ఫ్లషింగ్, పైప్లైన్ మరమ్మతు పనులు, ఇతర నిర్వహణ పనులు ముందుగానే చేపట్టాలన్నారు. వేసవి ప్రభావం ప్రారంభమైందని, మార్చ్, మే, జూన్ లలో భూగర్భ జలాలు అడుగంటిపోవడం వంటి అంశాల కారణంగా నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ప్రణాళికాబద్ధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మున్సిపాలిటీలోని వార్డులలో, గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి తాగునీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, తాగునీటి వనరులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ట్యాంకుల్లో క్లోరినేషన్, బ్లీచింగ్ సక్రమంగా నిర్వహించాలన్నారు. అలాగే ఏడు రిజిస్టర్ లను తప్పనిసరిగా నిర్వహించాలని, వాటిలో ముఖ్యంగా ఫిర్యాదుల రిజిస్టర్, క్లోరినేషన్ వివరాల రిజిస్టర్, తాగునీటి సరఫరా రిజిస్టర్, పైప్లైన్ లీకేజీల రిజిస్టర్, బ్లీచింగ్ నిల్వల రిజిస్టర్ లను సరైన విధంగా నిర్వహించాలని, మండలాల వారీగా సమన్వయ సమావేశాలను ఏర్పాటు చేయాలని, వచ్చే మూడు నెలలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ జూమ్ మీట్ సమీక్షలో జెడ్పీ సీఈవో మాధురీ షా, జనగామ మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఘనపూర్ (స్టేషన్) మునిసిపల్ కమిషనర్ రవీందర్, డీపీఓ స్వరూప, ఈఈ హౌసింగ్ మాత్రు నాయక్, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, ఈఈ మిషన్ భగీరథ (ఇంట్రా) శ్రీకాంత్, అడిషనల్ డీఆర్డీఏ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బాలరాజుకు నియామక పత్రాన్ని అందజేసిన కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమింపబడ్డ యశ్వంతపూర్ ఎంపీటీసీ మెరుగు బాలరాజుగౌడ్ కు బుధవారం డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి యశ్వంతపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బాలరాజ్ గౌడ్‌ను నియమిస్తూ గురువారం నియామక పత్రాన్ని డీసీసీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డినియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూపార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కష్టపడ్డ వారందరికీ పదవులు లభిస్తాయని, రాజకీయాల్లో ప్రజాసేవ కోసమే పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రతి కార్యకర్త, నాయకులు కీలకంగా పనిచేయాలని ఆదేశించారు. మెరుగు బాలరాజు గౌడ్ మాట్లాడుతూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తన నియామకం పట్ల డీసీసీ అధ్యక్షులు జనగామ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, అలాగే సహకరించిన మండల అధ్యక్షులకు, జిల్లా ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తన నియామకం పట్ల పార్టీ విధేయుడిగా పార్టీ కార్యక్రమాలు, ప్రజలకు అన్ని పథకాలు అందే విధంగా తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

సేవాలాల్ జయంతిని విజయవంతం చేయండి


డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రభుత్వ ఆదేశం ప్రకారం జనగామ ఆర్ డి ఓ గోపి రామ్ సూచన మేరకు నేడు పట్టణంలోని ఎన్ఎంఆర్ గార్డెన్ లో నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని విజయవంతం చేయాలని బంజారా నాయకులు, పిసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 9 గంటలకు స్థానిక నెహ్రూ పార్క్ నుండి ప్రారంభం అయ్యే ర్యాలీ 10 గంటలకు సభాస్థలికి చేరుకుంటుందని, ఈ కార్యక్రమానికి జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. బంజారా నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, యువకులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

మృతుల కుటుంబాలకు పీఎసీఎస్ చైర్మన్ పరామర్శ..

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని చౌటపెల్లి గ్రామానికి చెందిన కునమాల ఎల్లమ్మ మరణించగా గురువారం పర్వతగిరి సొసైటీ చైర్మెన్ ఎం.మనోజ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ, బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే మండలం లోని కల్లెడ గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు ముంజాల స్వామి ప్రమాదవశాత్తూ తాటి చెట్టు పై నుండి జారిపడి మృతి చెందగా ఎంజీఎం ఆసుపత్రిలో కలిసి మతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కల్లెడ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు

- మార్చి 5 నుండి 25 వరకు పరీక్షలు నిర్వహణ
- 17 పరీక్షా కేంద్రాలలో 8945 మంది పరీక్షలకు హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల పరీక్షలకు పక్కా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సమన్వయ సమావేశానికి ఏసిపి పండారి నితిన్ చేతన్ ఇంటర్మీడియట్ పరీక్షల నోడల్ అధికారి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆధ్వర్యంలో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల వార్షిక పరీక్షలు 2025 మార్చి 5వ తేదీ నుండి మార్చి25వ తేదీ వరకు 17 కేంద్రాలలో నిర్వహిస్తున్నామని, పరీక్షలు రాసేందుకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 4251మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 4694 మంది మొత్తంగా 8945 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 9 పరీక్ష కేంద్రాలు ఉన్నట్లు తెలియజేస్తూ, మూడు పరీక్ష కేంద్రాలు స్టేషన్ఘన్పూర్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మిగిలిన 5 పరీక్ష కేంద్రాలు నర్మెట్ట, దేవరుప్పుల, జాఫర్గడ్, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే పరీక్షల నిర్వహణకు ఉదయం 8గంటల వరకే చేరుకోవాలని తెలియజేసారు. సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ప్రశ్నాపత్రాల తరలింపు లో అత్యంత భద్రత తీసుకోవాలన్నారు. విద్యార్థులు సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరా కు చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో, త్రాగునీరు శానిటేషన్ సౌకర్యాలు అన్ని పరీక్ష కేంద్రాలలో వైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రశ్నాపత్రాల కవరు శీలు తీయటం, జవాబు పత్రాలను కవరులో ఉంచి శీలు వేయడం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. చీఫ్ సూపరింటెంట్ కి తప్ప మిగతా వారికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు.పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాల ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సంబంధిత అధికారి చే జారీ చేయబడిన ఐడి కార్డులు ఉంటేనే తప్ప ఇతరులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని, ఏమైనా సందేహాలు ఉంటే టెలి మానస్ ను సంప్రదించాలన్నారు. ఆన్లైన్ సౌకర్యం కల్పించి టోల్ ఫ్రీ నెంబర్ 14416 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కలెక్టరేట్లో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు నిరంతరంగా పనిచేస్తుందని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి దినేష్ రెడ్డి, జిల్లా వైద్య అధికారి మల్లికార్జునరావు, విద్యాశాఖ అధికారి రమేష్, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్త్రీ నిధి రికవరీ వేగవంతంగా ఉండాలి



- సిబ్బంది పనితీరు మెరుగు పర్చుకోవాలి.
- స్త్రీనిధి రికవరీ లో నిర్దేశించుకున్న లక్ష్యాలు నెరవేర్చాలి.
- రికవరీలో జాప్యం సరికాదు.
- ఆదేశించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ కార్యాలయ మీటింగ్ హాల్లో గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఆధ్వర్యంలో స్త్రీనిధి, మహిళా శక్తి, ఇందిరమ్మ క్యాంటిన్, బ్యాంక్ లింకేజి తదితర అంశాలపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ముందుగా స్త్రీనిధి కార్యకలాపాలపై సమీక్షిస్తూ రికవరీ లక్ష్యాల పై అశ్రద్ధ వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డిపిఎం, ఎపిఎం, సిసి లతో కలెక్టర్ సమీక్షిస్తూ కాలయాపన తగదన్నారు. రికవరీలపై పట్టు సాధించాలని నిరంతరం సమీక్షిస్తూ కఠిన చర్యలు తీసుకుంటేనే తప్ప సాధ్యం కాదని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ ప్రగతి సాధించాలన్నారు. మహిళా శక్తి పథకం ఎంపిక, ప్రగతి పై కలెక్టర్ సమీక్షిస్తూ పథకం విస్తత పరచాలని లబ్దిదారులు ఎంపిక వేగవంతం గా ఉండాలని, మార్చి నెలాఖరు లోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్నారు. ఇంటి నిర్మాణం కొరకు చేపడుతున్న ఇటుకల తయారీ యూనిట్ పై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, ఇటుకల తయారీ యూనిట్ ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ పథకానికి లబ్ధిదారుల ను త్వరితగతిన గుర్తించి ఎంపిక చేయాలన్నారు. బ్రిక్ యూనిట్ స్థాపనకు లబ్ధిదారులను సందర్శింప చేయాలన్నారు. యూనిట్ పై పూర్తి అవగాహనా వచ్చిన తర్వాతనే బ్రిక్ యూనిట్ మంజూరు చేయాలన్నారు. ఇందిరా మహిళా క్యాంటీన్ లలో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలానికి ఒక మహిళా క్యాంటిన్ తప్పని సరిగా ఏర్పాటు చేయించాలన్నారు. సోలార్ యూనిట్లు రఘునాథపల్లి లో, పాలకుర్తి లలో ప్రారంభించెందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంక్ లింకేజి లో లక్ష్యాలు సాధించాలన్నారు. వెనుక బడిన మండలాలపై దష్టి పెట్టాలని అధికారులకు తెలిపారు. ఈ సమీక్షసమావేశంలో జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి వసంత ఉపాధి హామీ పథకం అదనపు పిడి చంద్రశేఖర్, డిపిఎంలు ఎపిఎంలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి శుక్రవారం ప్రత్యేక తనిఖీలు

ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇక నుండి ప్రతి శుక్రవారం ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, క్లస్టర్, నోడల్ అధికారులందరూ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గహాలను సందర్శించి, తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, క్లస్టర్, నోడల్ అధికారులందరూ రోజూ వారి శాఖ పరమైన కార్యకలాపాలతో పాటు ప్రతి శుక్రవారం రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గహాలను సందర్శించి, ఆయా రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గహాల పరిశుభ్రతా ప్రమాణాలు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యార్థుల శ్రేయస్సు, ఆహార భద్రత, తదితరాల వంటి వాటిని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనాలు చేయాలని బుధవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆదేశించారు. ఇంతకుముందు ఎలాగైతే ప్రతి బుధవారం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించారో అదే విధంగా.. ఇప్పుడు కూడా జిల్లా యంత్రాంగమంతా రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గహాల పర్యవేక్షణలో భాగస్వాములు అయ్యి.. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించడం తో పాటు , ఉన్నత ప్రమాణల తో కూడిన విద్య అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రమాద భీమాతో జర్నలిస్టులకు భీమా

- కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



నిరంతరం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద భీమా ఉపయోగపడుతుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. టీ.ఎస్.జే.యు రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, జాయింట్ సెక్రటరీ రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు ఆధ్వర్యంలో జనగామ జిల్లా టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ జర్నలిస్టు యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు గల పలు సమస్యలను జర్నలిస్టు నాయకులు కలెక్టర్ కు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగపురి నాగరాజు లతో పాటు టీ ఎస్ జే యూ జనగామ జిల్లా అధ్యక్షులు ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి కొన్నే ఉపేందర్, గౌరవ సలహాదారు చిల కిరణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు ఎం.శివ కుమార్, యూనియన్ ప్రతినిధులు పి.రాజు, చెల్లోజు నవీన్ చారి, ఓంకార్, అఫ్రోజ్, గన్ను కార్తీక్, వినోద్, లక్షమయ్య, పాండు, దేశాయ్ రెడ్డి, చిటుకుల అంజయ్య, గండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలి

పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలి

ఏర్పాట్లను పరిశీలించిన సిఐ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భాగంగా ఈనెల 25 నుండి మార్చి ఒకటి వరకు జరిగే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేసేందుకు పనుల్లో వేగం పెంచాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి అధికారులను సూచించారు. గురువారం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించి ఆలయ అధికారులకు పలు సూచనలు చేశారు. పార్కింగ్ స్థలాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో ఏర్పాట్లపై ప్రత్యేక దష్టి పెట్టాలని సూచించారు. ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలతో పాటు గుట్ట చుట్టూ విద్యుద్దీపాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అలంకరించాలని అన్నారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులు పోలీసులకు, ఆలయ అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, ఎస్సై దూలం పవన్ కుమార్, ఆలయ సూపరింటెంట్ కొత్తపల్లి వెంకటయ్య, హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి, కానిస్టేబుల్ సూర్య ప్రకాష్ లతోపాటు ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

చత్రపతి శివాజీ జీవితం స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-కాశిబుగ్గ



చత్రపతి శివాజీ మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకమని కొంతం సంగీత్ అన్నారు. మరాఠయోధుడు మహారాష్ట్ర సామ్రాజ్య నిర్మాత చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలను గురువారం గ్రేటర్ వరంగల్ 12వ డివిజన్ లో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొంతం సంగీత్ మాట్లాడుతూ శివాజీ తల్లి జీజియాబాయి చిన్నతనం నుండి భారత, రామాయణ గాథలు చెప్పి వీర లక్షణాలను ఉగ్గు పట్టిందన్నారు. అనతి కాలంలోనే యుద్ధ తంత్రాలలో పట్టు సాధించి మహారాష్ట్ర సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా వ్యూహాలు రచించిన శివాజీ 17ఏళ్ల వయసులోనే వందలాది కోటలను స్వాధీన పరుచుకుని సుదీర్ఘకాలం పరిపాలన సాగించిన ఎన్నడు పవిత్ర స్థలాలను ధ్వంసం చేయలేదన్నారు. యుద్ధంలో పట్టుబడిన ఖైదీలు పిల్లలు స్త్రీలకు సహాయం చేశాడని గుర్తు చేశారు. శివాజీ తన సామ్రాజ్యంలో అన్ని మతాలను సమనంగా చూశారని అన్నారు. అందరిని సమానంగా చూసినందునే ఆయనకు చత్రపతి అనే బిరుదు లభించిందని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ 12,13, 22,23వ డివిజన్లకు చెందిన నాయకులు మెరుగు సాంబయ్య, కందిగట్ల విజయ్, కూరపాటి సంపత్, బూర రాము, పెంట కొమరయ్య, రాపోలు సతీష్, కూచన సదానందం, కూచన ఓదెలు, మెరుగు శ్రీరాములు, కందికట్ల రమేష్, వలకట్ల కేశవులు, పేరుక సుధాకర్, ఎస్డీ సయ్యద్, క్యాతం శివ, పిండి శివ, జక్కుల సమ్మయ్య, ముంత్రాతి వెంకటేశ్వర్లు, వంగ సంపత్, ధర్మపురి రామారావు, ఆడెపు దేవేందర్, బండారి శ్రీనివాస్ రెడ్డి, గొలుసుల సదానందం, తాళ్లూరి వినోద్, తిప్పర్తి కష్ణ, చిలువేరు నరేష్, భీమనాదుల సాయి, పాదం సాయి, కందిగట్ల వసంత్, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులు సెక్స్ సార్టెడ్ సెమెన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజు

నవతెలంగాణ- పర్వతగిరి

పాడి రైతులు సెక్స్ సార్టెడ్ సెమెన్ ను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్య అధికారి డాక్టర్ కె.రాజు తెలిపారు.మండలం లోని మూడెత్తుల తండా గ్రామంలో గురువారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ శిబిరంనకు స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ కె.రాజు హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని, దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరం లో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 76 పశువులు రాగా 32 ఎదకు రాని పశువులకు, 26 దూడలకు నట్టల నివారణ మందులు, 4 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు,1 కృత్రిమ గర్భధారణ, 6 సాధారణ చికిత్సలు, 7 పశువులకు చూడి పరీక్షలు జరిపారు. ఈ శిబిరంలో ఏరియా గోపాలమిత్ర సూపర్‌వైజర్ కరిమిల్ల రఘువీర్, గోపాలమిత్రులు తాటికాయల ఉపేందర్, పి.వెంకటేశ్వర్లు, బి.లక్ష్మయ్య, డి.కుమారస్వామి గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



గుంతలు పూడ్చివేత



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలో ప్రధాన రహదారిపై గుంతలను పోలీసులచే స్థానికులు పూడ్చారు. ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారిపై లోతైన గుంతలు ఏర్పడడంతో వాహనదారులకు ప్రమాదాలు ఉన్న నేపథ్యంలో గమనించిన వర్ధన్నపేట పోలీసులు స్థానికులచే గుంతలను పూడ్చివేశారు. ఈకార్యక్రమంలో ఎస్సై రాజు స్థానిక సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

రమేష్‌కు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని కల్లెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ముదురుకోల రమేష్ తల్లి లచ్చుమ్మ అనారోగ్యంతో హనుమకొండ లోని ఏకశిలా పార్కు (మాక్స్ కేర్)ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆమెను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు తదితరులు పాల్గొన్నారు

వెంకటేశ్వర నర్సింగ్‌హోం తనిఖీ.

నవతెలంగాణ-మహబూబాబాద్



నిక్మా హెల్త్ కేర్ సెంటర్ (వెంకటేశ్వరనర్సింగ్‌హోం)ను గురువారం మహబూ బాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమీల తనిఖీ చేశారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జీ.మురళీధర్ ఆదేశాల మేరకు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమీల నిక్మా హెల్త్ కేర్ సెంటర్‌ని తనిఖీ చేశారు. హాస్పిటల్ రికార్డ్స్‌ను పరిశీలించుతూ ఇన్ పేషెంట్స్ వివరాలను, రిజిస్టర్ ఔట్ పేషెంట్స్ రిజిస్టర్, రోగులకు అందిస్తున్న సేవలను గురించి, ల్యాబ్ పరీక్షల అన్ని రికార్డులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కేవీ రాజు, గీతలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా లక్ష్మీ ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం:



మహిళ కాంగ్రెస్ విభాగంలో గత కొంత కాలంగా పని చేస్తున్న కొండపల్లి లక్ష్మీని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు, జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు తెలిపారు. పార్టీ కోసం పని చేస్తున్న మహిళలకు కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత ఇచ్చిన మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నునావత్ రాధ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ పోరిక బాలరాంనాయక్‌లకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.



సమస్యలపై పాలకుల నిర్లక్ష్యం విడనాడాలి

- వామపక్ష పార్టీల నాయకులు
- సమస్యలపై కరపత్రం విడుదల

నవతెలంగాణ-తొర్రూర్

తొర్రూరు ప్రాంత సమస్యలు పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యం విడనాడాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. దశల వారి ఆందోళనలో భాగంగా తొర్రూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గురువారం తొర్రూరు ప్రాంత సమస్యలపై వామపక్ష పార్టీల నాయకులు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బొల్లం అశోక్, సీపీఐ ఎంఎల్ మాసులైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సీపీఐ మండల కార్యదర్శి బంధు మహేందర్‌లు మాట్లాడుతూ తొర్రూర్‌లో మంజూరైన వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణానికి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలన్నారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని, రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సీసీ రోడ్డు నిర్మించాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలలన్నారు. డివిజన్ కేంద్రమైన తొర్రూర్‌లో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్‌టీవో, ఫైర్ స్టేషన్, ఇరిగేషన్ ఆఫీస్‌తో పాటు మినీ స్టేడియం తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు, రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలన్నారు. పై డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 22న తొర్రూర్ ఆర్డీవో ఆఫీస్ ఎదుట తొర్రూర్ ప్రాంత ప్రజా సమస్యల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరుప తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ.యాకూబ్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సీపీఐ తొర్రూర్ మండల నాయకులు గణపురం లక్ష్మణ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్, వీరన్న, జమ్మల శ్రీను, మార్క సాంబయ్య, తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, వెంకన్న, మహేందర్, మురళి, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత

- ప్రముఖసినీ మ్యూజిక్ డైరెక్టర్ బోలె

నవతెలంగాణ-మహబూబాబాద్



జీవితం జీవించడానికే, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని ప్రముఖ సినీ మ్యూజిక్ డైరెక్టర్ బోలే పేర్కొన్నారు. గురువారం మానుకోటకు వచ్చిన ప్రముఖ సినీ సంగీత దర్శకుడు బోలె, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మహత్యల నివారణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా బోలే మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడు, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మందిని డాక్టర్ అశోక్ కాపాడటం అభినందనీయమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పరికి పండ్ల అశోక్, ఎన్ఎస్ఎస్. అధికారి కూతురు సత్యనారాయణ, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు సాధుల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శాంతన్ రామరాజు , బీజేపీ రాష్ట్ర నాయకులు బాలు నాయక్, మునుకుంట్ల ఐలేశ్, ప్రభుత్వ కళాబృందం సభ్యులు భరత్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మానుకోటకు మహర్దశ

- ఎమ్మెల్యే మురళీ నాయక్ కృషితో ఔటర్ రింగురోడ్డు నిర్మాణం
- శంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ కృషితో ఔటర్ రింగురోడ్డు నిర్మాణం కానుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. రూ.125కోట్ల వ్యయంతో 10.05కి.మీ. రోడ్డును నిర్మాణం జరగనుందని తెలిపారు. దినదినాభివృద్ధి చెందుతున్న మానుకోట ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయని, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ పనిచేస్తున్నారన్నారని హర్షం వ్యక్తంచేశారు. గెలిచిన సంవత్సర కాలంలోనే రూ.370కోట్ల నిధులతో మానుకోటను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ప్రజానాయకుడు మురళీనాయక్‌దేనన్నాడు. నిరంతరం రాష్ట్ర మంత్రులూ, ముఖ్యమంత్రిని కలుస్తూ మానుకోట అభివృద్ధికై కొట్లాడి అత్యధిక నిధులు తెస్తున్న మురళీనాయక్ నియోజకవర్గంలోని మౌళిక సదుపాయాల కల్పనలో ముందున్నాడన్నాడు.

ఘనంగా సామాజిక న్యాయ దినోత్సవం

నవతెలంగాణ-తొర్రూరు



లింగ సమానత్వం, స్వదేశీ ప్రజలు, వలసదారుల హక్కులను ప్రోత్సహించడానికి ఫిబ్రవరి 20న ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారని నవయుగ విజన్ యూత్ అసోసి యేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ అన్నారు. గురువారం స్థానిక సమత డిగ్రీ కళాశాలలోయువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్ర వరంగల్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, సూపరిండెంటెంట్ బానోతు దేవిలాల్‌ల ఆదేశాల మేరకు తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సామాజిక న్యాయ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ కాంపిటీషన్స్ ర్వహించామన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిభ కనపరచారని, విజేతలైన ఎండీ.తస్లీమా ప్రథమ, లక్ష్మీ ప్రవళిక ద్వితీయ, నర్మద తృతీయ బహుమతులు గెలుచుకున్నారని, సమతా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వాడపల్లి వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులను అందజేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ మేనేజర్ రామకృష్ణ, హరీష్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలను నియంత్రించాలి

- మాదక ద్రవ్యాల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి
- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలని మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కలిగించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం ఐడీవోసీ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మచారీలతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కో కో-ఆర్డినేషన్ సెంటర్ కమిటీ (ఎన్‌కార్డ్)సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణకు పోలీసశాఖ కృషి చేస్తోందని, వాటికి ఇతర శాఖలన్ని సహకారం అందించాలన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టే దిశగా దృష్టి సారించాలని, గంజాయి ఒక సామాజిక దురాచారంగా తయారైందన్నారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలన్నారు. సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు, వీటిపై అవగాహనా కల్పించేందుకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని, పాఠశాల విద్యార్థులకు ప్రార్థన సమయాలలో పలు సందేశాలతో అవగాహన కల్పించాలని, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ప్రతీ పట్టణ మండల, గ్రామ స్థాయిలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం కలిసి మాదక ద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకించి గంజాయి వివిధ మార్గాల ద్వారా రవాణాలో ఉందని, వాటిపై పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు నిఘా పెట్టి నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ఇతర శాఖలనుండి కూడా సహకారం అందించాలన్నారు. మాదకద్రవ్యాల రవాణా, ఉత్పత్తి చేయడం చట్టవ్యతిరేకమైన చర్య అని, జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఈ మాదకద్రవ్యాల సరఫరా ఎక్కువగా ఉందని, అటువంటి ప్రాంతాల్లో పోలీస్ శాఖ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని, ఇట్టి చర్యలకు పాల్పడిన వారు కఠినంగా శిక్షించబడుతారని తెలిపారు. ప్రజలు ముఖ్యంగా యువతీయువకులు ఈ మాదకద్రవ్యాలకు బానిసై తమ ఉన్నత భవిష్యత్తును నాశనం చేసుకోరాదని కోరారు. అదేవిధంగా గంజాయికి బానిసైన వారి కోసం మెడికల్ విభాగం ఆధ్వర్యంలో డీఅడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి వినియోగం ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతీ పాఠశాలలో, కాలేజీల్లో మాదక ద్రవ్యాలపై యువతకు అవగాహన పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు కృష్ణవేణి, గణేష్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లకావత్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్, డ్రగ్ ఇన్స్‌పెక్టర్ ఉమారాణి, జిల్లా టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ వెంకట్రాములు, ట్రైబల్ వేల్ఫేర్ డీడీ దేశీరాం, డీఐఈవో మాదార్, బీసీ డెవలప్‌మెంట్ అధికారి నరసింహస్వామి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ లీల, వైద్యశాఖ అధికారి శ్రీరాములు సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ పరిశ్రమ పనులను సత్వరమే ప్రారంభించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న

నవతెలంగాణ-బయ్యారం:

అపారమైన ఇనుప ఖనిజ నిక్షేపాలు కలిగిన బయ్యారం మండలంలో ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఈప్రాంత అభివృద్ధికి స్వతరమే స్టీలు పరిశ్రమ పనులను ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని వేజేళ్ళ సైదులురావు భవనంలో అంగిరేకు నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మభ్యపెట్టుటకు ప్రయత్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి జలాలు బయ్యారం పెద్ద చెరువుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా వస్తే నీటి కొరత ఉండదని, బొగ్గు, విద్యుత్, రహదారి, డోలమైట్ తదితర వనరులు సైతం పుష్కలంగా ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమ స్థాపించే విషయంలో నిర్లక్ష్యం చేయరాదని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని బయ్యారం, గార్ల, గూడూరు మండలంలో దాదాపు 5 వేల 300 వందల 42 హెక్టార్లు ఖనిజం విస్తరించి ఉన్నట్లుగా అధికారిక లెక్కలు చెబుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ నెల 24న బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని వామపక్షాల ఆధ్వర్యంలో జరిగే నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో నాయకులు నిడికొండ చంటి, వల్లాల వెంకన్న, ఎస్కే.యాకూబ్, బల్లెం ఆనందరావు, ఎన్.మోహన్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల శాతాన్ని పెంచాలి

- ఎంఈవో మహంకాళి బుచ్చయ్య
- ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మండలంలోని మడిపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి మహంకాళి బుచ్చయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు, పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్థ్యాను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఒక పాఠ్యాంశాన్ని బోధించి ఉపాధ్యాయులకు సూచనలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక మడిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటికాయల సురేందర్, ప్రధానోపాధ్యాయులు సీఆర్‌పీ పి.కల్పన, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు.. యూరియా కొరత..!

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



అన్నదాతలకు పంట చివరి దశలో యూరియా అవసరం ఉండడంతో యూరియా దొరకక రైతులు ఉదయం 8 గంటలకే తమ వ్యవసాయ పనులు వదులుకొని యూరియా కోసం ఆగ్రోస్, సహకార సొసైటీ వద్ద క్యూలైన్ కట్టి యూరియా కోసం ఎగబడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

ఎన్‌హెచ్ సర్వేలో.. ఉద్రిక్తత..

- భారీగా పోలీసుల మోహరింపు
- అడ్డుకోవడానికి యత్నించిన స్థల యజమానులు
- సర్వే కొనసాగించిన అధికారులు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలో ఇల్లెందు రహదారిలో భారీగా పోలీసుల బందోబస్తు వద్ద రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులు సర్వే నిర్వహించారు. గురువారం సర్వే సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎవరు ప్లాట్ ఓనర్లు, భూముల యజమానులు అడ్డుకోకుండా పోలీసులను భారీగా మోహరింప చేశారు. డీఎస్పీ తిరుపతిరావు ఆధ్వర్యంలో సీఐ దేవేందర్ నేతృత్వంలో భారీ బందోబస్తు నిర్వహించారు. మహబూబాబాద్‌లో కురవి రహదారిలో ఉన్న సాధారణ ఆంజనేయ స్వామి టెంపుల్ నుంచి ఇల్లందు రహదారిలో ఉన్న సబ్‌స్టేషన్ వరకు జాతీయ రహదారి 930 పి నిర్మాణం కోసం అధికారులు సర్వే నిర్వహించారు. ఈసర్వేలో సుమారు 200 మంది ప్రజలకు చెందిన ఇంటి స్థలాలు కోల్పోతున్నారు వలిగొండ నుంచి వయా తిరుమలగిరి, తొర్రూర్, మహబూబాబాద్ ఇల్లందు, కొత్తగూడెం, భద్రాచలం వరకు నిర్మించే జాతీయ రహదారి నిర్మాణ పనుల కోసం భూసేకరణ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే వలిగొండ నుంచి తొర్రూర్ వరకు టెండర్ పనులు పూర్తయి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి ఈక్రమంలో తొర్రూర్ నుండి భద్రాచలం వరకు రోడ్డు భూమి సేకరణ పనులు కొనసాగుతున్నాయి. మహబూబాబాద్‌లో చేపట్టిన భూ సేకరణ పనులలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానిక ఇండ్ల యజమానులు సర్వేనెంబర్ పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. మున్సిపల్‌కి ఐదు కిలోమీటర్ల దూరం నుంచి రోడ్డు నిర్మించాలని మున్సిపల్ దగ్గర నిర్మించడం మూలంగా అతి ఖరీదైన ఇళ్లస్థలాలు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుందా లేదా అనే విషయం కూడా అధికారులు చెప్పకుండా సర్వే నిర్వహించడంతో స్థానిక ఇళ్ల స్థలాల యజమానులు గగ్గోలు పెట్టారు. ఉదయం 5 గంటలకే భారీగా మోహరించిన పోలీసులు బందోబస్తు నిర్వహించగా రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులు సర్వే నిర్వహించారు. మధ్యాహ్నం వరకు సర్వే పనులు కొనసాగాయి. బాధితులు మాట్లాడుతూ నేషనల్ హైవేను వ్యవసాయ భూమి నుండి నిర్మించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రజలు పైసా పైసా కూడా పెట్టి దాచుకున్న పట్టా ఇందాక భూమి నుంచి రోడ్డు నిర్మాణ పనులు చేయడం దుర్మార్గమన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పనులు కొనసాగించేది లేదని హెచ్చరించారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు..

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని తీగలవేణి, గాజులగట్టు, గూడూరు, బొద్దు గొండ గ్రామాలలోని ఎరువుల దుకాణాలను మహబూ బాబాద్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్‌రావు నాయక్ ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు . స్టాక్ వివరాలను పరిశీలించారు. స్టాక్ రిజిష్టర్లు, బిల్ బుక్‌లు నిరంతరం వ్యవసాయాధికారి దగ్గర అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు. యూరియాను ఎక్కువ మోతాదులో కాకుండా అధికారుల సూచనల మేరకు తగిన మోతాదులో వాడాలన్నారు. రైతుల ందరికీ అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచుతామని, ఎటువంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తీగలవేణి, గ్రామంలో డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వేను పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో గూడూరు మండల వ్యవసాయాధికారి ఎండీ.అబ్దుల్ మాలిక్, గుండెంగ క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి మధు, రైతులు పాల్గొన్నారు

మిర్చి రైతన్నల కంట కన్నీరు.. కల్లాల్లోనే మిర్చి పంట..



- పెట్టుబడులు కూడా రాని వైనం
- ఆర్థిక సంక్షోభంలో మిర్చి రైతులు

నవతెలంగాణ-బయ్యారం:

మిర్చి పంట వేసిన రైతులు అత్యల్పంగా మిర్చి ధర పడిపోవడంతో ఏమీ చేయాలో దిక్కుతోచని దుస్థితిలో మిర్చి పంటను కలాల్లోనే ఉంచి, కంట కన్నీరు కారుస్తూ దీన స్థితిలో కొట్టుమి ట్టాడు తున్నారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా ఆకాల వర్షం కురిస్తే పంట తడిస్తే పరిస్థితి ఇంకా దారుణంగా మారుతుందని, పంట తడిస్తే అటూ అమ్మలేక, ఇటూ కలాల్లో ఉంచలేక ఏమీ చేయాలో తెలియని స్థితిలో రైతన్నలు ఉన్నారు. మిర్చి పంటలకు సరైన ధరలు లేక పెట్టిన పెట్టుబడులు రాక, కూలీల ఇబ్బందులతో మిర్చి పంట రైతన్నలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన అమాయక రైతులు దళారుల బారిన పడి మోసపోతున్నారు. గత సంవత్సరం మిర్చి పంటకు ధర కొంత మెరుగ్గా ఉండటంతో రైతులు ఈఏడాది మిర్చిసాగు వైపు ఆసక్తి చూపారు. మిర్చి పంట దిగుబడి ప్రారం భంలో ఫిబ్రవరి నెలలో 20 వేల ధర కాస్తా ప్రస్తుతం అత్య ల్పంగా రూ.12 నుంచి రూ.13 వేలకు పడి పోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రానటువంటి దుస్థితి నెలకొందని రైతన్నలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మిర్చి తోటల్లో మిర్చి ఏరివేయడానికి కూడా కూలీలు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో గత సంవత్సరం అధిక దిగుబడులు, అధిక గిట్టుబాటు ధర లభించడంతో ఈ సంవత్సరం 80 హెక్టార్లలలో మిర్చి పంటను సాగు చేశారు. మిర్చి పంటకు మొదట్లోనే ఎండు తెగులు, బుడిద తెగుళ్లు, నల్లి సోకి పంట నష్టం వాటిల్లినా దిగుబడి ఆశాజనకంగా ఉంది. దిగుబడి ఉన్న మార్కెట్ ధర నిర్ణయం లేకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. వారు చెప్పిందే ధరగా అమ్మకాలు చేపట్టాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో రైతులు వేలల్లో నష్టపోతున్నారు. మార్కెట్‌లో మిర్చి క్వింటాకు నాణ్యత మేరకు రూ.13 వేల వరకు ధర ఉండగా, గిరిజన ప్రాంతాల్లోని దళారి వ్యాపారులు మార్కెట్‌లో ధర లేదని నమ్మబలికి రూ10, 11 వేలకే కొనుగోలు చేస్తున్నారు. మిర్చి పంట రైతులు ఏకరంకు రూ.1 లక్ష వరకు పెట్టుబడులు పెట్టి రూ.లక్ష 30 వేల వరకు వెచ్చిద్దామని అనుకొని తీరా అమ్మబోతే గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు కూడా రాలేని దుస్థితి నెలకొందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మిరప కాయలు కొనుగోలు చేయకపోవడంతో మార్కెట్ ధర తెలియక పెట్టుబడులు, అప్పులు తీర్చేందుకు గ్రామాల్లోకి వచ్చే దళారులకు పంటను విక్రయిస్తున్నారు. ప్రస్తుతం కిలో మిర్చి కాయాలు కోసెందుకు కూలీలకు రూ.13 ఇచ్చినా కూలీలు దొరకడం లేదని రైతులు తెలిపారు. కూలీ ఖర్చులు, పెట్టుబడులు పోనూ తమకు ఏమీ మిగలడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. మిర్చి పంట వేసే క్రమంలో కూడా కల్తీ విత్తనాల కారణంగా మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మళ్లీ గిట్టుబాటు ధరలేక పోవడంతో రెండో సారి మిర్చి రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పెట్టిన పెట్టుబడులు కూడా రాని దుస్థితి

మిర్చి ధర తీవ్రంగా పడిపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాని దుస్థితి నెలకొందని దీంతో అప్పులు ఎలా తీర్చాలో కూడా అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. గతేడాది గిట్టుబాటు ధర ఉండడంతో ఈ ఏడాది కూడా మిర్చి పంటను వేశాం. పెట్టుబడులు కూడా తీరని దుస్థితి నెలకొంది. ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.

-ఇస్లావత్ రవి, మిర్చి పంట సాగు రైతు

గోదాముల్లో సన్న బియ్యం..

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలోని పాకాల వాగు ఒడ్డున ఉన్నా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోదాములకు సివిల్ సప్లై కి సంబంధించిన సన్న బియ్యం దిగుమతి అవుతున్నాయి. 5000 మెట్రిక్ టన్నులగల సామర్థ్యం గల గోదా ముల్లో సన్న బియ్యం నిల్వచేసేందుకు ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు రావడంతో గత రెండు రోజుల నుండి సన్న బియ్యం దిగుమతి చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి లారీలలో సన్న బియ్యం దిగుమతి అవుతుంది

కానిస్టేబుళ్లకు రివార్డులు..

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లకు మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్‌నాధ్ కేకన్ చేతుల మీదుగా రివార్డులను అందుకున్నారు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న రాజేష్, అమ కానిస్టేబుళ్లు రివార్డులను అందుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం ఫిబ్రవరి 21, 2025 www.navatelangana.com

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై

మంత్రి కోమటిరెడ్డి చేసిన వాక్యాలు సరికాదు

సొసైటీ మాజీ చైర్మన్, గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లిలో జరిగిన రాజ లింగమూర్తి హత్య విషయంలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలను గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు, గణపురం మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ఖండించారు. హత్య విషయంలో రాజకీయం చేయడం మంచిది కాదని, హత్యకు భూ వివాదాలు కారణమని స్థానిక ప్రజలు, పోలిసులు చెప్పున్నప్పటికి, కావాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత స్వేచతో కొట్లాడుకునే వారు ప్రజలను పక్కదారి పట్టించేందుకు చిల్లర మాటలు మానేయాలని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై ఇంకొకసారి నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీపై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకొని,ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కోరారు.

బహుజనులు ఏకం కావాలి

నవతెలంగాణ-టేకుమట్ల

అధికార ప్రతిపక్ష పార్టీల బడా నాయకులు బిసి నాయకులను ఎగదోసి పావులుగా వాడుకొని ఈ అగ్రకుల పార్టీల నాయకులు కుట్రలను గమనించకుండా బీసీ నాయకులు ఒకపక్క తెలంగాణ వ్యాప్తంగా బీసీలు ఎస్సీ మైనార్టీలు ఏకమై అగ్రకుల పార్టీలకు బుద్ధి చెప్పి తెలంగాణలో బహుజన రాజ్యాధికారం కోసం ఏకం కావాల్సిన సమయం ఆసన్న మైందని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలు ఎస్సీలు ఏకతాటి పైకి వస్తే వారి అక్రమ దందాలు నడవయనే భయంతో అగ్రకుల నాయకుల ఆడిస్తున్న ఆటలు బలి కావద్దని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చాకలి ఐలమ్మ దొడ్డి కొమురయ్య షేక్ బందగి ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీ అన్నగారిన ప్రజలను ఏకం చేసి పాపన్నగౌడ్ కలలుగన్న బహుజన రాజ్యం కోసం ఏకం కావాలని కోరారు.



బలమైన సంఘమే ఆర్ఎంపీ,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్

ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ రి జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ గౌడ్

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్రంలో బలమైన సంఘమే తెలంగాణ ఆర్ఎంపీ,పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘమని భూపాలపల్లి ఆర్ఎంపీ, పీఎంపీ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ గౌడ్ అన్నారు. గురువారం మహదేవపూర్‌లో గ్రామీణ వైద్యుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ముఖ్యదితిగా హాజరై మాట్లాడారు.పల్లెల్లో గ్రామీణ వైద్యులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వెళ్ళవద్దని, పరిమితికి మించిన వైద్యం చేయరాదని సూచించారు. అందరూ ఐక్యంగా ఉంటూ యూనియన్ నియమ,నిబంధనలు పాటించాలన్నారు. జిల్లా కేంద్రము, కాటారం సబ్ డివిజన్‌తో పాటు అన్ని మండల కేంద్రాలలో యూనియన్ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కోసం, నిలిసిపోయిన పారా మెడికల్ శిక్షణ తరగతులు పున: ప్రారంభానికి ఇప్పటికే స్థానిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావులకు విజ్ఞప్తి చేసినట్లుగా తెలిపారు. పారమెడికల్ శిక్షణ ఇస్తామని మేనిపేస్టో పెట్టిన ఘనత మంత్రి శ్రీధర్ బాబే దన్నారు. రాష్ట్రంలో చిన్న,చిన్న సంఘాలు పట్టిక వస్తున్నాయని వాటిని ఎవరు నమ్మవద్దని సూచించారు. అనంతరం

నూతన కార్యవర్గం ఎన్నిక..

మహాదేవపూర్ మండల ఆర్ఎంపీ,పిఎంపీ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా కల్వచర్ల రమేష్,ప్రదాన కార్యదర్శి మోరే సతీష్, కోశాధికారి కీర్తి శంకర్, ఉపాధ్యక్షుడు నెరేళ్ల శ్రీనివాస్, రాజు, అధికారప్రతినిదిగా మోబిన్‌ఖాన్, గౌరవ అధ్యక్షుడు బిఆర్ చారి,ముఖ్య సలహాదారి ఆకుల రాజయ్యతో పాటు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మిడుదొడ్ల రాజు,ఉపాధ్యక్షులు చింతల కుమార్ యాదవ్,దొడ్ల అశోక్ తోపాటు ఆయా గ్రామాల వైద్యులు పాల్గొన్నారు.

డ్యూటీలో ఉన్న వ్యక్తిని ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-మహదేవపూర్

ఆర్టీజన్ విద్యుత్ ఉద్యోగులను అర్హతలు బట్టి డిపార్ట్మెంట్ పోస్టులకు కన్‌వర్షన్ చేయాలని ఆర్టీజన్ కన్వర్సన్ జాక్ ఆధ్వర్యంలో గురువారం జరిగే విద్యుత్ సౌదా ముట్టడిలో పాల్గొనకుండా తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్. 82) టీజీ యన్. పి. డి. సి. యల్ కంపెనీ కార్యనిర్వాహణ అధ్యక్షులు నాగుల తిరుపతిరెడ్డి పెద్దంపేట విద్యుత్ ఉపకేంద్రంలో డ్యూటీలో ఉండగా మహాదేవపూర్ స్టేషన్ పోలీసులు సబ్‌స్టేషన్‌కు వెళ్లి అరెస్ట్ చేసి తర్వాత విడిచిపెట్టారు. డ్యూటీ లో వున్నవాళ్లను అరెస్ట్ చేయడం బాధాకరమని తోటి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

రామంజాపూర్ ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-ములుగు



విద్యార్థులకు నాణ్యమైన, విద్య భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.వెంకటపూర్ మండలం రామంజాపూర్‌లోని ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ మెనూ ప్రకారంగా భోజనం నాణ్యతంగా, రుచికరంగా అందిస్తునారా, విద్య బోధిస్తున్న తీరును కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, పడక గదులు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆన్నారు.స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు.విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆదివారం మెనులో విద్యార్థులకు అందించే భోజనం ఫోటోలు గూగుల్ షీట్ లో పంపాలని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీ చేపటడతామని, ఎక్కడైనా లోటు పాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇంటర్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

నవతెలంగాణ-భూపాలపల్లి



ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఇంటర్ మీడియట్ పరీక్షలు నిర్వహణపై గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ అధికారి, పోలీస్, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, పోస్టల్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొదటి, రెండవ సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 1820 మంది, ద్వితీయ సంవత్సరం లో1795 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ ఒకటి, సిట్టింగ్ స్క్వాడ్ 2, జిల్లా పరీక్షల కమిటీ ఒకటి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఇంటర్ మీడియట్ అధికారి వెంకన్న, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, ఆర్టీసీ డిఎం ఇందు, డిఎస్పీ నారాయణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పోస్టల్ ఇన్స్పెక్టర్ రామ కష్ణ, వైద్య ఆరోగ్య శాఖ నుండి డా శ్రీదేవి పాల్గొన్నారు.

'దిగజారిపోతున్న కాంగ్రెస్ మండల నాయకులు'

నవతెలంగాణ-టేకుమట్ల



కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ రోజురోజుకు దిగజారిపోతున్నారని టేకుమట్ల బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు మహమ్మద్ అక్రమ్ విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాలు చేస్తే ఉన్నతంగా ఉండాలని, కానీ వ్యక్తి గత విమర్శలు చేయడం సరి కాదన్నారు. ప్రజా సమస్యల పై స్పందించి పోరాటం చేస్తున్న ప్రతి పక్ష పార్టీల నాయకులపై విమర్శలు చేయడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశంలో యూత్ నాయకులు రెడ్డి రాజుల రాజు, బోండ్ల ప్రభాకర్, బందెల శ్రావణ్, గొల్లపల్లి జగదీష్ గౌడ్, సట్ల శ్రీధర్, శ్రీపతి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

రుణం కోసం మండల సమాఖ్యకు వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

పేదరికాన్ని రూపుమాపడానికి కేంద్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల అభివద్ధి కోసం 2023ఆర్థిక సంవత్సరంలో వడ్డీలేని రుణాలు ఇవ్వడానికి మంజూరు చేసిన డబ్ల్యూడిసి రూ.179 కోట్ల నిధుల నుంచి మా వీవోకు రుణం ఇవ్వాలని మండలంలోని గాదంపల్లి గ్రామానికి చెందిన సంతోషిమాత వీవో సంబంధించిన మహిళలు మండల సమాఖ్య అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసుకొని మాట్లాడారు పెద్దతూండ్ల గ్రామానికి రూ.54 లక్షలు మంజూరు చేసిన నేపథ్యంలో డబ్ల్యూడిసి నిధులు ఎస్సి,ఎస్టీ సంఘాలకు మాత్రమే రుణాలు ఇస్తామని తెలిపిన మండల ఎపిఎం,ఎంఎస్ఏ,మండల సమాఖ్య అధ్యక్షురాలు కిషన్‌రావుపల్లి ఆమ్లెట్ గ్రామంలో బిసిలకు సైతం రూ.15 లక్షలు రుణం ఇవ్వడం జరిగింది, కావున తమది కూడా ఆమ్లెట్ గ్రామం కాబట్టి రూ.54 లక్షల నుంచి తమ వివోకు కూడా రూ.20 లక్షల రుణం ఇవ్వాలని కోరారు.లేదంటే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకపోతామని తెలిపారు.



కుల దురహంకార హత్యలపైన కఠినంగా వ్యవహరించాలి

డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

హిందూ ధర్మం పేరిట యువకులు నిధులు,భూములు విశ్వాసాలు పేరుతో బహిరంగంగా దాడులు చేయటం ఒక సంస్కృతిగా మారిందని,మతోన్మాదుల నుండి రాష్ట్రాన్ని రక్షించుకోవాలని డిహెచ పిఎస్ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్లో రాచపల్లి భద్రయ్య అధ్యక్షతన డిహెచ్‌పిఎస్ భూపాలపల్లి జిల్లా సమితి సమావేశం నిర్వహించగా అనిల్‌కుమార్ హాజరై మాట్లాడుతూ ఉన్మాదం తలకెక్కిన వీర రాఘవరెడ్డి లాంటి వ్యక్తులు రాష్ట్రంలో దేశంలో అనేక మంది ఉన్నారని, అలాంటి వారిని పౌర సమాజం ఏరివేయాలని కోరారు. రాష్ట్రంలో జరిగిన కుల దుర హంకారుల హత్యలసందర్భంగా బాధితులకు అండగా నిలబడగలిగితే ప్రభుత్వం పట్ల పేదలకు ఒక మేరకు నమ్మకం కలుగు తుందన్నారు. కానీ ఆ పాత్ర ప్రభుత్వం నిర్వహించటం లేదన్నారు. దీంతో ప్రభుత్వ స్వభావం కూడా విధితమవుతుందని. రంగరాజన్‌పై భౌతిక దాడికి పాల్పడిన ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా జీవితాంతం జైలులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డిహెచ్‌పిఎస్ జాతీయ సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందునూరి రాజరత్నం,జిల్లా కార్యదర్శి రాసపల్లి భద్రయ్య,జాతీయ సమితి సభ్యురాలు పొనగంటి లావణ్య,జిల్లా ఉపాధ్యక్షుడు నేరెళ్ల జోసెఫ్,జిల్లా సహాయ కార్యదర్శి పెద్దమామల సంధ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు. కమలాకర్, సింహాద్రి, పద్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

వచ్చిన దారిలోనే వెళ్తున్న పులి

నవతెలంగాణ-కాళేశ్వరం

గత మూడు రోజుల నుండి కాళేశ్వరం ప్రాంతంలో ఉన్న పెద్దపులి తిరుగు ప్రయాణం మొదలుపెట్టింది. గురువారం కాళేశ్వరం గ్రావిటి కెనాల్ సమీపంలో అడుగులను గుర్తించిన ఆటావి శాఖ అధికారులు, కెనాల్ ప్రదేశం ఎవ్వరికి వెళ్లకూడదని ఆదేశాలు జారీ చేసారు. సాయంత్రం కన్నెపల్లి మీద నుండి బీరసాగర్ అడవుల్లోకి వెళ్లినట్లు తెలిపారు. రసాగర్, కుదురుపెల్లి రైతులు, డవిలోకి వెళ్లకూడదని, మేకల, ఆవులు, బర్రెలు అడవిలోకి పంపకూడదదని తెలిపారు.

మేక్ ఇన్ ఇండియాకు టెస్లా తూట్లు..!

జర్మనీ నుంచి కార్ల దిగుమతి | భారత్‌లో విక్రయాలపైనే దృష్టి



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చెప్పుకొంటున్న మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి టెస్లా తూట్లు పెడుతోంది. ఆ కంపెనీ జపాన్‌లో తయారు చేసిన కార్లను రెడీమేడ్‌గా తెచ్చి భారత్‌లో విక్రయించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుందని రిపోర్టులు రావడమే ఇందుకు నిదర్శనం. ప్రపంచంలోని వివిధ దేశాల్లో కార్లు తయారు చేస్తున్న టెస్లా కంపెనీ ఇప్పట్లో భారత్‌లో ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకుంటున్నట్లు సమాచారం. దిగుమతి చేసిన కార్లనే ఇక్కడ విక్రయించాలని భావిస్తోంది. జర్మనీ రాజధాని బెర్లిన్‌లోని తమ అతిపెద్ద గిగా ఫ్యాక్టరీలో తయారయిన కార్లను భారత్‌కు ఎగుమతి చేయాలని యోచన. భారత ప్రభుత్వ కొత్త ఈవీ పాలసీ ప్రకారం విద్యుత్ కార్ల దిగుమతికి సంబంధించి రూ.4,150 కోట్ల పెట్టుబడులకు హామీ ఇస్తే 15 శాతం సుంకం మాత్రమే విధించనుంది. దీంతో ప్రతీ ఏడాది 8,000 వాహనాలను దిగుమతి చేసుకోవడానికి వీలుంది. దేశీయంగా తయారీలో స్థానికంగా ముడిసరకు సమకూర్చుకోవాలన్న నిబంధన కూడా ఉంది. కాగా.. బెర్లిన్‌లో టెస్లా వై మోడళ్ల తయారవుతున్నాయి. వీటిని తొలుత భారత్‌కు ఎగుమతి చేయాలని యోచిస్తోంది. టెస్లా ప్లాంట్‌ను ఎలాగైన తాము దక్కించుకోవాలని గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోటాపోటీగా ఉన్నాయి.

భారత్‌లో తయారీ ప్లాంట్ నెలకొల్పాలని టెస్లాకు ఓ దశలో యోచన ఉన్నప్పటికీ.. దానికి ట్రంప్ మోకాలడ్డు వేశారని నిపుణులు విశ్లేషిస్తున్నారు. భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుబట్టారు. ప్రపంచంలోని ప్రతీ దేశం తమను వాడుకోవాలని ప్రయత్నిస్తోందని ఎలన్‌మస్క్‌తో కలిసి పాల్గొన్న ఓ కార్యక్రమంలోనే ట్రంప్ వ్యాఖ్యానించారు. సుంకాలతో లబ్ధి పొందాలని చూస్తున్నాయని పేర్కొన్నారు. మస్క్ భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి సిద్ధం అవుతున్నారని.. ఇది ఆయనకు మంచిదే కావచ్చు కానీ.. అమెరికా పరంగా చూస్తే చాలా అన్యాయమేనని ట్రంప్ అనడం గమనార్హం. ఎలన్ మస్క్ ముందే ఈ వ్యాఖ్యలు చేయడంతో టెస్లా తయారీ యూనిట్‌ను భారత్‌లో నెలకొల్పడంపై నీలినీడలు కమ్ముకున్నాయని నిపుణులు భావిస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబయి నగరాల్లో రెండు షోరూమ్‌లు ఏర్పాటు చేసేందుకు టెస్లా ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇందుకోసం నియామకాల కోసం ప్రకటనలు కూడా జారీ చేసిన విషయం తెలిసిందే.

ఇక గూగుల్ పే బాదుడు
కార్డ్ చెల్లింపులపై 1 శాతం రుసుం..

న్యూఢిల్లీ : ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక గూగుల్ పే తన వినియోగదారులకు షాక్ ఇచ్చింది. క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డులతో గూగుల్ పే నుంచి చేసే చెల్లింపులపై కన్వీనియన్స్ ఫీజు వసూలు చేయడం ప్రారంభించింది. విలువను బట్టి 0.5 నుంచి 1 శాతం వరకు చార్జి వసూలు చేయనుంది. దీంతో ముఖ్యంగా కరెంట్ బిల్లులు, గ్యాస్ బుకింగ్ చెల్లింపుల వినియోగదారులపై భారం పడనుంది. ఇతర ఫిన్‌టెక్ సంస్థలు పేటీయం, ఫోన్‌పే సంస్థలు ఇప్పటికే ఈ తరహా ఫీజును వసూలు చేస్తోన్నాయి. ఇప్పటి వరకు ఉచితంగా అందించిన గూగుల్ పే కూడా ఇకపై బాదుడును షురూ చేసింది. గూగుల్‌పేలో ఇటీవల క్రెడిట్ కార్డ్ ద్వారా విద్యుత్ బిల్లు చెల్లించిన ఓ వినియోగదారుడిపై రుసుం వసూలు చేసినట్టు జాతీయ మీడియాలో ఓ కథనం వచ్చింది. తాను చెల్లించిన కరెంట్ బిల్‌పై రూ.15 కన్వీనియన్స్ ఫీజు రూపంలో గూగుల్ పే వసూలు చేసినట్టు ఆ వ్యక్తి తెలిపారు. కాగా ఈ చార్జీలు అందరికీ వర్తిస్తాయా లేదా అనేది గూగుల్ పే స్పష్టం చేయాల్సి ఉంది. యూపీఐ లావాదేవీలకు మాత్రం ఈ చార్జీలు వర్తించవని తెలుస్తోంది. గతేడాది నుంచే మొబైల్ రీచార్జీలపై రూ.3 వసూలు చేస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 12 వేల కోట్ల యూపీఐ చెల్లింపులు నమోదయ్యాయి.



హాబిటాట్స్ ట్రస్ట్ గ్రాంట్ తన 8వ ఎడిషన్ కోసం దరఖాస్తులు

నవతెలంగాణ : భారతదేశ సహజ ఆవాసాలు, స్వదేశీ జాతులను రక్షించేందుకు కట్టుబడిన లాభాపేక్షలేని సంస్థ హాబిటాట్స్ ట్రస్ట్, ది హాబిటాట్స్ ట్రస్ట్ గ్రాంట్స్ తన 8వ ఎడిషన్‌ను ప్రారంభించామని ప్రకటించింది. ఈ ఎడిషన్ ముఖ్యాంశం ది హాబిటాట్స్ ట్రస్ట్ (THT) రీసెర్చ్ గ్రాంట్‌ను పరిచయం చేస్తుండగా, ఇది పర్యావరణ పరిరక్షణ, సామాజిక మరియు సాంకేతిక అంశాలపై ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యాన్ని కలిగి ఉంది. దరఖాస్తులు ఫిబ్రవరి 15 నుంచి మార్చి 17 వరకు పంపించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఫైనల్స్‌కు చేరుకున్న వారి వివరాలను అక్టోబర్ 2025లో ప్రకటిస్తారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు, సంస్థలు www.thehabitatstrust.orgలో దరఖాస్తు చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా పరిరక్షణ ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చేందుకు, ఈ ఏడాది చరిత్రలో అతిపెద్ద ఫండింగ్ సైకిల్ రూ.3.5 కోట్లకు పైగా నిధులు కేటాయించారు. దరఖాస్తు సమర్పణ తేదీలు : ఫిబ్రవరి 15 నుంచి మార్చి 17, 2025 వరకు

కై ఇండియా నుంచి కాన్ ఫేస్ రేజర్

నవతెలంగాణ-హైదరాబాద్: వ్యక్తిగత వస్త్రధారణ ఉత్పత్తులలో సంస్థ కై ఇండియా కాన్ రేజర్ ను మహిళల కోసం అందుబాటులోకి తీసుకువచ్చినట్టు చెప్పారు. మృదువైన, మచ్చలేని మరియు ప్రకాశవంతమైన ముఖ చర్మాన్ని సాధించడానికి నొప్పిలేకుండా అప్రయత్నంగా పరిష్కారాన్ని అందించే ఒక విప్లవాత్మక సాధనం గా కై ఇండియా కెన్ రేజర్ నిలుస్తుంది అన్నారు. అసాధారణమైన అందాల సాధనాలను రూపొందించడంలో 116 సంవత్సరాల నైపుణ్యాన్ని కలిగి ఉన్న జపాన్ ప్రఖ్యాత కై బ్రాండ్ యొక్క భారతీయ అనుబంధ సంస్థగా, కై ఇండియా వ్యక్తిగత వస్త్రధారణ ప్రమాణాలను పెంచుతూనే ఉందన్నారు. కెన్ ఫేస్ రేజర్ వాడుకలో సౌలభ్యం కోసం రూపొందించబడిందనీ, చర్మం అంతటా అప్రయత్నంగా మెరుస్తూ, మృదువుగా, ప్రకాశవంతంగా మరియు అవాంఛిత జుట్టు నుండి విముక్తి కలిగిస్తుందని చెప్పారు.

టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ 2025ను ప్రారంభించనున్న ఫ్లిప్‌కార్ట్

నవతెలంగాణ : భారతదేశంలోని ప్రముఖ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్‌లలో ఒకటైన ఫ్లిప్‌కార్ట్ ఈ సంవత్సరం ఫ్లిప్‌కార్ట్ టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ 2025 (టిపిఎల్ 2025) యొక్క మొదటి ఎడిషన్‌ను ఫిబ్రవరి 20వ తేదీ మధ్యాహ్నం నుండి ప్రారంభించనుంది. గత విజయాల ఆధారంగా, టిపిఎల్ 2025, సరసత మరియు లభ్యత పట్ల ఫ్లిప్‌కార్ట్ యొక్క నిబద్ధతను కొనసాగిస్తుంది, అదే సమయంలో ప్రయాణంలో వినోదం కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తుంది. ఈ ఎడిషన్ అగ్రశ్రేణి టాబ్లెట్‌లపై పరిశ్రమ-ప్రముఖ డీల్‌లను అందిస్తుంది, దీని వలన వినియోగదారులు తమ బడ్జెట్‌ను పెంచకుండా వారి పరికరాలను అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. "స్క్రీన్ బడా, సీన్ బడా" అనే నేపథ్యంతో, వినోదం, విద్య మరియు ఉత్పాదకత టాబ్లెట్ అమ్మకాలకు కీలకమైన డ్రైవర్లు అని టిపిఎల్ 2025 హైలైట్ చేస్తుంది, ఓటిటి మరియు స్పోర్ట్స్ స్ట్రీమింగ్ వినియోగాన్ని పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను నెలకొల్పిన SMFG ఇండియా క్రెడిట్



నవతెలంగాణ : భారతదేశంలోని 6 వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొనగా "అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం (బహుళ వేదికలు)" కోసం SMFG ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించడం ద్వారా చరిత్ర సృష్టించింది. కంపెనీ 7వ ఎడిషన్ పశు వికాస్ డే (PVD)లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన అతిపెద్ద ఒకరోజు పశువుల సంరక్షణ శిబిరాలు ద్వారా ఈ మైలురాయిని సాధించారు. ఈ శిబిరాలు 16 రాష్ట్రాలలోని 500 ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించబడ్డాయి, దీనిద్వారా దాదాపు 1,90,000 మంది లబ్దిదారులు (1,50,000 పశువులు మరియు 40,000 పశువుల యజమానులు) ప్రయోజనం పొందారు.

లయన్స్‌గేట్ ప్లేలో తెలుగు క్రైమ్ డ్రామా 'దక్షిణ'

నవతెలంగాణ-హైదరాబాద్: న్యాయానికి కొత్త పేరు ఉంది- ఏసీపీ దక్షిణ! లయన్స్‌గేట్ ప్లే తన అత్యంత ఉత్కంఠభరితమైన సౌత్ డిజిటల్ క్రైమ్ యాక్షన్ చిత్రం 'దక్షిణ'ను ఫిబ్రవరి 21న విడుదల చేస్తోంది. కఠినంగా వ్యవహరించే ఏసీపీ దక్షిణగా సాయి ధన్షిక (కబాలి ఫేమ్) నటించింది. వైజాగ్‌ను భయపెడుతున్న క్రూరమైన సీరియల్ కిల్లర్‌ను విశ్రాంతి తీసుకోకుండా వెంబడించడం, దర్యాప్తులో నేరస్థుడిని మాత్రమే కాకుండా ఆమె స్వంత ప్రవృత్తులు మరియు నమ్మకాలకు అతీతంగా ఎలా వ్యవహరిస్తుందో ఈ చిత్రం చూపిస్తుంది. కల్ట్ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై ఓషో తులసి రామ్ దర్శకత్వం వహించి, అశోక్ షిండే నిర్మించిన ఈ దక్షిణ సినిమా, హై-స్టేక్ యాక్షన్ మరియు ఎమోషనల్ డెప్త్‌ను మిళితం చేసి, ప్రేక్షకులను వారి సీట్ల అంచున ఉంచేలా చేస్తుందనడంలో సందేహం లేదు.

'లవ్డ్ బై డివోటీస్'ను ప్రారంభించిన మేక్ మైట్రిప్

నవతెలంగాణ-హైదరాబాద్: భారతదేశంలో ఆధ్యాత్మిక ప్రయాణం ఎంతో అభివృద్ధిని చూసింది, యాత్రా గమ్యస్థానాలు ఇప్పుడు మేక్ మైట్రిప్ వారి మొత్తం గదుల రాత్రి బుకింగ్స్ Q3 ఆర్థిక సంవత్సరం 25లో 10% భాగస్వామం కలిగి ఉన్నాయి. ప్లాట్ ఫాంలో ఆధ్యాత్మికమైన గమ్యస్థానాల కోసం శోధనలు 2022తో పోల్చినప్పుడు 2024లో 46% పెరిగాయి, ఇది విశ్రాంత ప్రయాణాని కంటే విలక్షణంగా ఉండే ఎంతో అర్థవంతమైన మరియు ఆధ్యాత్మికంగా సుసంపన్నమైన ప్రయాణాల కోసం ప్రయాణికులలో పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తోంది. విశ్వాసం మరియు సంప్రదాయం అనుసరించే ఈ యాత్రికులలో తరచుగా కుటుంబంలోని వృద్ధ కుటుంబ సభ్యులు అధిక శాతంగా గల కుటుంబాలుగా ఉంటున్నాయి. తమ అవసరాలకు తగిన విధంగా సదుపాయాలతో ఉన్న సరైన బసను కనుగొనడం వారికి ప్రాధాన్యతగా మారింది. బసను గుర్తించడం సులభతరం చేయడానికి, మేక్ మై ట్రిప్ 'లవ్డ్ బై డివోటీస్' ను పరిచయం చేసింది, దీనిలో 26 ప్రముఖ ఆధ్యాత్మిక గమ్యస్థానాలలో 450౦ హోటల్స్ మరియు హోమ్ స్టేస్ యొక్క కలక్షన్ ఉంది. ఆధ్యాత్మిక ప్రయాణాల ప్రణాళిక ఊహలను తొలగించి ప్రయాణికులు సౌకర్యం, సౌకర్యం మరియు పొందడానికి తమ నిర్దిష్టమైన అవసరాలను కేటాయించే బసలను కనుగొనేలా ఇది హామీ ఇస్తుంది.

హైదరాబాద్ PW విద్యాపీఠ్‌లో ఆనంద రామన్‌తో పాటు 25 మంది సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు

నవతెలంగాణ-హైదరాబాద్: హైదరాబాద్‌లోని PW విద్యాపీఠ్‌లో తన విద్యా వనరులను బలోపేతం చేసుకునే లక్ష్యంతో విద్యా వేదిక ఫిజిక్స్‌వాలా (PW), ఆనంద రామన్‌తో పాటు 25 మంది సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులను నియమించుకుంది. ఆనంద రామన్ (మాజీ-FIITJEE డైరెక్టర్) విద్యార్థులకు రసాయన శాస్త్రాన్ని బోధించడంలో 20 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగి ఉన్నారు. హైదరాబాదులో జరిగిన ఒక వేడుక కార్యక్రమంలో ప్రకటించబడిన ఈ విస్తరణ, PW యొక్క ఎదుగుదల మరియు విద్యావిషయక వ్యూహానికి అనువుగా ఉంటుంది. ప్రస్తుతం, ఇప్పటికే నగరంలో మాదాపూర్, హబ్సిగూడ మరియు కూకట్‌పల్లిలో PW యొక్క విద్యాపీఠ్ కేంద్రాలు నెలకొల్పబడి ఉన్నాయి.

4,625 కుటుంబాల సర్వే పూర్తి
ఈ నెల 28 వరకు గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో దఫా కుల గణనలో గురువారం వరకు 4,625 కుటుంబాల సర్వే పూర్తయిందని అధికారులు ప్రకటించారు. టోల్ ఫ్రీ నెంబర్ 040-2111111 ద్వారా 6,415, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో 4,227, వెబ్ సైట్ ద్వారా 398 కుటుంబాలు తమ పేర్లను నమోదు చేసుకున్నాయని తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు 2,254 గృహాల ఎన్యుమరేషన్, 1,091 కుటంబాల డేటా ఎంట్రీ పూర్తయిందని తెలిపింది. గతేడాది నవంబర్ 6ననుంచి డిసెంబర్ 25 వరకు నిర్వహించిన కులగణన గణంకాలపై పలు అభ్యంతరాలు వ్యక్తం కావడంతో ఈ నెల16నుంచి 28 వరకు రీసర్వే నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. రెండో దఫా కులగణనకు ఇంకా ఎనిమిది రోజులు సమయం మిగిలి ఉంది.

ఇసుక తవ్వకాలు పెంచండి
భూగర్భ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇసుక తవ్వకాలను పెంచి ప్రజల అవసరాలకు తగినంత అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని భూగర్భ, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ అధికారులను అదేశించారు. గురువారం తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ ఎమ్‌డీతో కలిసి ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్లను తనిఖీ చేశారు. మహదేవ్‌పూర్ మండలంలోని బొమ్మాపూర్, అన్నారం, పలుగుల, ఏలేశ్వరం, మద్దులపల్లి రీచ్‌లను సందర్శించి ఇసుక కాంట్రాక్టర్లు, స్థానిక గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఎక్కువ పరిమాణంలో ఇసుక తవ్వకాలు జరిపి, ప్రజల అవసరాలకు సరఫరాను పెంచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన జయశంకర్ భూపాలపల్లితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి రెట్టింపు ఆదాయాన్ని పెంచడంతో పాటు, నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా అనుక్షణం పర్యవేక్షించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

గిరిజన జాతిని చైతన్యపర్చిన మహనీయుడు
సంత్‌సేవాలాల్ మహారాజ్

కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి
సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన జాతిని చైతన్యపరిచేందుకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో భాగంగా భోగ్ బండారి హోమంలో ఆయన పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ కూడా హాజరయ్యారు. గిరిజన కళాకారుల ఆటపాటలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. 'బంజారా ధార్మిక వ్యాప్తి మహాసంఘ్' ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భోగ్ భండారో హోమంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటంలోనూ, విదేశీయుల దండయాత్రల నుంచి దేశాన్ని కాపాడటంలోనూ ఆదివాసీ గిరిజనుల పాత్ర కీలకమని చెప్పారు. ప్రకృతితో మమేకమై జీవిస్తూ.. ప్రకృతిని కాపాడేందుకు ఆదర్శవంత జీవితాన్ని అందించింది ఆదివాసులేనన్నారు. విదేశీ రాజుల దురాక్రమణలతో బంజారాలు చెల్లాచెదురై, వ్యసనాలకు గురైన సమయంలో సేవాలాల్ వారి కోసం పనిచేశారని కొనియాడారు. బంజారాల సాధికారత అవసరాన్ని, చదువు గొప్పతనాన్ని, ఐకమత్యంగా ఉండాల్సిన ఆవశ్యకతను బోధించిన విషయాన్ని గుర్తుచేశారు. ధర్మ బద్ధంగా నడుచుకోవడం, ఆధ్యాత్మిక జీవనశైలిని అనుసరించడం, ప్రకృతిని, సహజ వనరులను కాపాడుకోవాల్సిన అవసరాన్ని సేవాలాల్ మహారాజ్ ఆచరించి చూపించారన్నారు. కేంద్ర ప్రభుత్వం బంజారాలు, ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తున్నదని చెప్పారు. మహారాష్ట్రలోని నాగపూర్, ముంబైలలో సేవాలాల్ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. బంజారా బాషకు గుర్తింపు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో ఐకమత్యంతో ముందుకెళ్తూ.. ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవడంతోపాటుగా మతమార్పిడులకు బాధితులు కాకుండా చైతన్యవంతంగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

ఏసీబీకి చిక్కిన ఎస్సీ కార్పొరేషన్ మేనేజర్
రూ.1 లక్ష నగదు స్వాధీనం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

భారీ మొత్తంలో లంచం తీసుకుంటూ తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి సంస్థ మేనేజర్ బి. ఆనంద్‌కుమార్ గురువారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఏసీబీ డీజీపీ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పై కార్పొరేషన్‌కు చెందిన పనులను పూర్తి చేసిన ఒక కాంట్రాక్టర్‌కు రూ.33 లక్షల బిల్లులను మంజూరు చేయటానికి గానూ మేనేజర్ ఆనంద్‌కుమార్ రూ.1.32 లక్షలను డిమాండ్ చేశారు. అయితే, ఇందులో రూ.1 లక్ష తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు కాపుకాసి ఆనంద్‌కుమార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూ.1 లక్ష లంచం సొమ్మును స్వాధీనపర్చుకొని, నిందితుడిని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు.



అదానీ కంపెనీ పనులు
తక్షణమే నిలిపివేయండి

పర్యావరణ అనుమతులు లేవు..నిర్మాణం అక్రమం
మీర్జాపూర్ థర్మల్ పవర్ ప్లాంటుపై ఎన్జీటీలో పిటిషన్
నిర్మాణ పనులపై ట్రిబ్యునల్ అసంతృప్తి
ఆరోపణలపై యూపీ సర్కారు స్పందనను కోరిన బెంచ్

న్యూఢిల్లీ : యూపీలో అదానీ కంపెనీకి షాక్ తగిలింది. మీర్జాపూర్ జిల్లాలో నిర్మిస్తున్న వివాదాస్పద థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద జరుగుతున్న పనులను తక్షణమే నిలివివేయాలంటూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(ఎన్జీటీ)లో ఒక పిటిషన్ దాఖలైంది. 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని అదానీ కంపెనీ ఇక్కడ చేపడుతున్నది. మీర్జాపూర్ థర్మల్ ఎనర్జీ (యూపీ) ప్రయివేటు లిమిటెడ్ అనేది అదానీ గ్రూపునకు అనుబంధంగా ఉంటుంది. తప్పనిసరైన పర్యావరణ అనుమతులు లేకుండానే ఇది సరిహద్దు గోడను నిర్మించిందనీ, భూమిని చదును చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్నది.

ఈ పిటిషన్‌పై జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ, జ్యుడిషియల్ సభ్యులు సుధీర్ అగర్వాల్, ఎక్స్‌పర్ట్ మెంబర్ సెంథిల్ వెల్‌లతో కూడిన ముగ్గురు సభ్యుల ప్రిన్సిపల్ బెంచ్ విచారణ జరిపింది. అదానీ కంపెనీ చేపడుతున్న నిర్మాణంపై బెంచ్ అసంతృప్తిని వ్యక్తం చేసింది. నిర్మాణాన్ని ప్రారంభించటానికి పర్యావరణ అనుమతులున్నాయా అని అదానీ గ్రూపును శ్రీవాస్తవ ప్రశ్నించారు. అయితే, కంపెనీ తరఫున హాజరైన న్యాయవాది పర్యావరణ అనుమతులు లేవని సమాధానమిచ్చారు. సరైన అనుమతులు లేనపుడు ఈ పనులను ఎలా కొనసాగిస్తారని శ్రీవాస్తవ ప్రశ్నించారు.

ఈ పిటిషన్‌ను పర్యావరణవేత్త దేబాదిత్యో సిన్హా దాఖలు చేశారు. ఆయన తరఫున పరూల్ గుప్తా ఎన్జీటీ ముందు వాదనలు వినిపించారు. ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణాన్ని ఆపాలనీ, ఈ నిర్మాణం కారణంగా అక్కడి సైట్, వైల్డ్‌లైఫ్ డ్యామేజ్ అవుతున్నదని పరూల్ గుప్తా ఎన్జీటీని కోరారు. అదానీ గ్రూపు చేపడుతున్న నిర్మాణం అక్రమమని ఆరోపించారు. వృక్షసంపదను, అటవిని నిర్మూలిస్తున్నారని వివరించారు.అయితే, అఫిడవిట్ దాఖలు చేయాలని మీర్జాపూర్ థర్మల్ ఎనర్జీకి ఎన్జీటీ ఇప్పటికే చివరి అవకాశం ఇచ్చింది. అయినప్పటికీ.. అదానీ గ్రూపు అఫిడవిట్‌ను దాఖలు చేయకపోవటం గమనార్హం. కాగా, ఈ ఆరోపణలపై వివరణ ఇవ్వాలని యూపీ ప్రభుత్వాన్ని ఎన్జీటీ ఆదేశించింది. ఈ కేసులో యూపీ కాలుష్య నియంత్రణ బోర్డు (యూపీపీసీబీ) భాగం కానందున.. అది సమర్పించిన నివేదికను ట్రిబ్యునల్ తిరస్కరించింది.

ఏపీలో గంట గంటకూ మోత

విద్యుత్ చార్జీల బాదుడు
చిరువ్యాపారులకూ టైమ్ అఫ్ డే విధానం అమలు
గృహవినియోగదారులకు మాత్రమే మినహాయింపు : ఎపిఇఆర్‌సి అనుమతి

అమరావతి : విద్యుత్ సంస్కరణల అమలులో మరో కీలక అడుగు పడింది. ఛార్జీలు పెంచడం లేదంటూనే వినియోగదారుల జేబులు ఖాళీ చేసే మరో విన్యాసానికి రాష్ట్ర సర్కారు తెరతీసింది. అదే వినియోగదారుల 'పీక్ అవర్' అవసరాలపై ఛార్జీల కత్తి పెట్టడం! తప్పనిసరిగా విద్యుత్‌ను వినియోగించాల్సిన సమయాల్లో ఛార్జీల మోత మోగించడం! డిమాండ్‌ను బట్టి ఛార్జీలు విధించే ఈ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) అనుమతి ఇచ్చింది. దీంతో ఇప్పటివరకు హెచ్‌టి వినియోగదారులకు మాత్రమే పరిమితమైన ఈ 'టైమ్ ఆఫ్ డే' విధానం ఇక నుంచి చిరువ్యాపారులకు కూడా అమలు కానుంది. గృహ వినియోగదారులను మాత్రం ప్రస్తుతానికి ఈ విధానం నుంచి మినహాయించారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహకాలను, రాయితీలను ఇస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనల్లోనూ విద్యుత్ సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు అదనపు రుణాలతో పాటు పలు ఇతర రాయితీలనూ ప్రకటించింది. మరోవైపు విద్యుత్ సంస్కరణలకు తానే ఆద్యుడినని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే చెప్పుకుంటున్న సంగతి తెలిసిందే. సంస్కరణల బాటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరుగులు తీస్తున్న నేపథ్యంలో ఈ 'టైమ్ ఆఫ్ డే' లేదా 'పీక్ అవర్' ఛార్జీల మోత విధానం గృహ వినియోగదారుల తలుపు తట్టడానికి ఎక్కువ సమయం పట్టదన్న అభిప్రాయం వినపడుతోంది.


ఏప్రిల్ ఒకటి నుండి అమలు

టైమ్ ఆఫ్‌డే విధానం ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి రానుంది. ఈ మేరకు 2025-26 ఆర్థిక సంవత్సరం పీక్ అవర్ వినియోగంలో ఒక విధంగా, ఆఫ్ పీక్ అవర్‌లో మరోవిధంగా ఛార్జీలు వసూలు చేసుకోవడానికి వార్షిక ఆదాయ నివేదిక (ఎఆర్‌ఆర్) లో విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించిన ఈ విధానానికి ఎపిఇఆర్‌సి అనుమతి ఇచ్చింది. దీనిప్రకారం స్వల్ప లోడ్(ఎల్‌టి) పారిశ్రామిక, వాణిజ్య వినియోగదారులకు కూడా ఈ పద్ధతిలో నూతన ఛార్జీలు అమలులోకి రానున్నాయి. దీని ప్రకారం ఉదయం ఆరు నుంచి 10 గంటల వరకు, సాయంత్రం ఆరు నుంచి పది గంటల వరకు పీక్ అవర్‌గా ఉంటుంది. ఉదయం పది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు, రాత్రి 12 నుంచి ఉదయం ఆరు గంటల వరకు ఆఫ్‌పీక్ అవర్‌గా ఉంటుంది. మధ్యాహ్నం మూడు నుంచి ఆరు గంటల వరకు, రాత్రి పది నుంచి 12 గంటల వరకు సాధారణ అవర్‌గా పరిగణిస్తారు. ప్రస్తుతం ఎల్‌టి వినియోగదారుల నుంచి 50 యూనిట్లలోపు వినియోగించే వారికి యూనిట్‌కు రూ.5.40లు, 51-100 యూనిట్లలోపు రూ.7.65, 101-300లోపు రూ.9.05, 301-500 మధ్య యూనిట్‌కు రూ.9.60, ఆపైన వినియోగించే వారికి రూ.10.15ల చొప్పున డిస్కంలు వసూలు చేస్తున్నాయి.

'స్మార్ట్' తప్పనిసరి...!

'వినియోగదారులు ఏ సమయంలో ఎంత విద్యుత్ వినియోగించారని తెలుసుకోవాలంటే స్మార్ట్ ప్రిపెయిడ్ మీటర్లు తప్పనిసరి కానున్నాయి. రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు ఈ ప్రిపెయిడ్ మీటర్లు అమర్చే కాంట్రాక్ట్‌ను అదానీ కంపెనీ దక్కించుకున్న విషయం తెలిసిందే. ఆ సంస్థ రాష్ట్రంలో 59,21,344 మీటర్లను వినియోగదారులకు బిగించనుంది. ఇప్పటికే అధిక విద్యుత్ వినియోగించే పరిశ్రమలతో పాటు చిన్న వ్యాపారస్తులకు కూడా ప్రిపెయిడ్ మీటర్లను డిస్కంలు బిగిస్తోన్నాయి. అదానీ మీటర్ల కోసమే టైం ఆఫ్ డే టారీఫ్ విధానాన్ని విద్యుత్ సంస్థలు అమలు చేస్తున్నాయని విద్యుత్ నిపుణులు పేర్కొంటున్నారు. టిఒడి విధానం వల్ల వినియోగదారులపై అధిక భారాలు పడతాయని, ఈ విధానాన్ని అనుమతించొద్దని ఇఆర్‌సి నిర్వహించిన బహిరంగ సభలో సిపిఎంతో పాటు ప్రజాసంఘాలు, పరిశ్రమలు కూడా డిమాండ్ చేశాయి. 2025 ఏప్రిల్, మే, సెప్టెంబర్, అక్టోబర్, 2026 ఫిబ్రవరి మార్చి నెలలను హైగ్రిడ్ డిమాండ్‌గా పేర్కొంది. 2025 జూన్ నుంచి ఆగస్టు వరకు, నవంబర్ నుంచి జనవరి వరకు లోగ్రిడ్ డిమాండ్‌గా విభజించింది.

చార్జీల్లో ఎలాంటి మార్పులేదు : ఇఆర్‌సి ఛైర్మన్ ఠాగూర్ రామ్‌సింగ్



విద్యుత్ ఛార్జీలు పెంచబోవడం లేదని, గతంలో ఉన్న ఛార్జీలో ఎలాంటి మార్పు లేదని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటర్ కమిషన్(ఎపిఇఆర్‌సి) ఇన్‌చార్జి చైర్మన్ ఠాగూర్ రామ్ సింగ్ తెలిపారు. తిరుపతి ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన టారిఫ్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఠాగూర్ మాట్లాడుతూ.. మూడు డిస్కములు (ఎస్‌పిడిసిఎల్, సిపిడిసిఎల్, ఇపిడిసిఎల్) ఏఆర్‌ఆర్ (మొత్తం రాబడి అవసరాలు) 58,868.52 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు ఇచ్చారని, (ఇందులో ఎస్‌పిడిసిఎల్ 22,830.44, సిపిడిసిఎల్ 12999.74, ఇపిడిసిఎల్ 23,038.34 కోట్లు). ఎపిఇఆర్‌సి 57,54.17 కోట్ల రూపాయలకు ఆమోదించిందని, రూ.1324.35 కోట్లు తిరస్కరించిందన్నారు. డిస్కంల ఆదాయ వ్యయాల మధ్య వ్యత్యాశంగా ఉన్న 12,632.40 కోట్ల రూపాయలను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జెన్కోల ద్వారా దిగుమతి చేసుకున్న బొగ్గులు సేకరించేందుకు ఆర్‌ఎస్‌ఆర్ (రైల్ సి రైల్) మోడ్ ద్వారా బొగ్గును రవాణా చేసేందుకు అనుమతించామన్నారు. కొత్త ఇంటి నిర్మాణం చేసుకునే వినియోగదారులకు డొమెస్టిక్ టారిఫ్ అమలు చేస్తామన్నారు. డెవలప్‌మెంట్ ఛార్జీలో 50 శాతం మాత్రమే చెల్లించి గృహ వినియోగదారులు అదనపు లోడు తీసుకునే క్రమబద్ధీకరణ పథకాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. మార్చి ఒకటి నుంచి జూన్ 30వ తేదీ వరకు ఇది అమల్లో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు వెంకటరమణారెడ్డి, డిస్కంల సిఎండిలు ఐ పృథ్వీతేజ్, ఎకెవి భాస్కర్, కె సంతోష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సామర్థ్యాన్ని పెంచే డ్యూటీ మీట్‌లు : రాష్ట్ర డీజీపీ జితేందర్

పతకాలు సాధించిన రాష్ట్ర పోలీసులకు అభినందన

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

పోలీసులలో నిమిడీకృతమైన సామర్థ్యాన్ని డ్యూటీ మీట్‌లు రాటుదేలుస్తాయని రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. జార్ఖండ్‌లో ఇటీవల జరిగిన ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించిన రాష్ట్ర పోలీసు బృందాన్ని గురువారం డీజీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ డ్యూటీమీట్‌లో రాష్ట్ర పోలీసులు ఆరు బంగారు పతకాలను, నాలుగు వెండి పతకాలను, ఎనిమిది కాంస్య పతకాలను సాధించారని ఆయన అభినందించారు. పోలీసులు సాధారణంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో తలమునకలై ఉంటారనీ, ఈ నేపథ్యంలోనే తమలోని శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవటానికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పోలీసు డ్యూటీ మీట్‌లు గీటురాయిగా నిలుస్తాయని జితేందర్ వివరించారు. ఫోరెన్సిక్ సైన్స్, యాంటీ సబాటేజ్ చెక్, బాంబు సెర్చింగ్ స్క్వాడ్ విభాగాలలో రాష్ట్ర పోలీసులకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ లభించినందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించి, సత్కరించారు. జార్ఖండ్‌లో జరిగిన ఆలిండియా పోలీసు డ్యూటీ మీట్‌కు రాష్ట్రం తరఫున సీఐడీ డీజీపీ షికా గోయెల్, రాష్ట్ర పోలీసు స్పోర్ట్స్ డీఐజీ రమేశ్‌లు నోడల్ అధికారులుగా వ్యవహరించారు.